జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 60 విశాఖపట్నం సోమవారం 07 నవంబరు 2022 8 పేజీలు వెల : 5.00

## మునుగోడులో కారు జోరు



మునుగోడు: దేశం దృష్టిని ఆకర్షించిన మునుగోడు ఉప ఎన్నిక తుది ఫలితం వెల్లడైంది. ముందు నుంచి త్రిముఖ పోటీ అని భావించినప్పటికి.. ఫలితాలు చూసిన తర్వాత బీజేపీ, టీఆర్ ఎస్ మధ్య మాత్రమే హోరా హోరీ పోటీ సాగినట్లు అనిపించింది. మునుగోడు గడ్డ తమ అడ్డా అని చెప్పుకొచ్చిన కాంగ్రెస్ అనుకున్నంత పోటీనివ్వలేకపోయింది. బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తుది వరకు పోరాడిన కారు జోరును తట్టుకోలేకపోయారు. మొత్తం 15 రౌండ్ల కౌంటింగ్ పూర్తైన తర్వాత టీఆర్ ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి 10,309 ఓట్ల ఆధిక్యంతో ప్రత్యర్థి బీజేపీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిపై విజయం సాధించారు. 15 రౌండ్ల కౌంటింగ్ లో ప్రతి రౌండ్ ఉత్కంఠభరితంగా సాగింది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో బీజేపీ కంటే నాలుగు ఓట్ల ఆధిక్యాన్ని సాధించిన టీఆర్‌ఎస్ అభ్యర్థి.. ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రారంభమైన తర్వాత మొదటి రౌండ్లో 1200కు పైగా ఓట్ల ఆధిక్యాన్ని సాధించారు. తరువాత రెండు, మూడు రౌండ్లలో బీజేపీ అభ్యర్థి స్వల్ప అధిక్యాన్ని కనబర్చారు. అయినప్పటికి మూడు రౌండ్లు ముగిసిన తరువాత కూడా టీఆర్ ఎస్ అభ్యర్థి ఆధిక్యాన్ని కనబర్చారు. నాలుగో రౌండ్ నుంచి 15 రౌండ్ల వరకు ప్రతి రౌండ్ లోనూ టీఆర్ ఎస్ అభ్యర్థి ఆధిక్యాన్ని కనబర్చారు. 2,3 రౌండ్లు మినహిస్తే మిగిలని అన్ని రౌండ్లలో టీఆర్ ఎస్ స్పష్టమైన ఆధిక్యాన్ని కనబర్చింది. చౌటుప్పల్, చండూరు అర్బన్ ప్రాంతాల్లో బీజేపీకి మెజార్టీ వస్తుందని ఆ పార్టీ ఆశించింది. అయితే మునుగోడు ఉప ఎన్నికలో పట్టణ ఓటర్లు కూడా టీఆర్‌ఎస్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. మొదటి నాలుగు రౌండ్ల ఓట్ల లెక్కింపు పూర్తైన తర్వాత.. తాము ఆశించిన విధంగా చౌటుప్పల్ మండలంలో మెజార్టీ రాలేదని బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వయంగా ప్రకటించారు.

## జగన్ ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్లు..



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజా సంకల్ప యాత్ర కు 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. మంత్రులు జోగి రమేష్, మేరుగ నాగార్జున, ఎంఎల్సీ లు లేళ్ళ అప్పిరెడ్డి, జంగా కృష్ణమూర్తి, వాసుబాబు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన భరోసానే ఎన్నికల మేనిఫెస్టో గా పెట్టిన సీఎం జగన్.. మేనిఫెస్టో లో 98% పూర్తి చేశారని అన్నారు. జగన్ పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, బలవంతుడైన జగనన్న ను ఎదుర్కోలేక.. పార్టీని ఇబ్బంది పెట్టేలా చేస్తున్నారని ఆరోపించారు. పవన్ చంద్రబాబు కూల్చేస్తాం అనడానికి ఇదేమైనా పేక మేడా అని వ్యాఖ్యానించారు. ప్రజల నుంచీ మనల్ని చంద్రబాబు కానీ పవన్ కానీ దూరం చేయలేరని మంత్రి స్పష్టం చేశారు.

**కూలిపోయిన పార్టీ టీడీపీ**

151 స్థానాల నుంచీ 175 స్థానాలకు వెళ్ళాలనే లక్ష్యంతో అందరూ పనిచేయాలని, కుప్పంతో సహా మొత్తంగా పవన్, చంద్రబాబు లను ఓడించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అనంతరం మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ.. ఐదేళ్ళ ముందు 3645 కిలోమీటర్ల పాదయాత్ర చేయాలని ముఖ్యమంత్రి జగన్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని, సీఎం జగన్ గుండె నిబ్బరం, ధైర్యంతో చేసిన పాదయాత్ర ఏపీకి సంక్షేమ పాలన తెచ్చిందన్నారు. జగన్ సామాజిక విప్లవానికి తెర తీశారని అన్నారు. బీసీలకు ఏదో చేశామని చెప్పుకున్న నేతలు.. చేసిందేమి లేదని ఆరోపించారు. సీఎం జగన్ అందరికి సముచితమైన స్థానం ఇవ్వడం ఒక చరిత్ర అని అన్నారు. ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమం సీఎం జగన్ చేశారని, గత ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాల వెన్ను విరిచారని విమర్శించారు. గడప గడపకు వెళితే అందరూ ధైర్యంగా జగన్ మాకు అన్నీ ఇచ్చారు.. మరల జగన్ రావాలని అంటున్నారు కోరుతున్నారని, కొందరు పాదయాత్రలో కార్లు, బస్సులు ఎక్కి దిగుతారు.. అది కాదు పాదయాత్ర కాదన్నారు. పాదయాత్ర ఎలా చేయాలో చేసిన పేటెంట్ రాజశేఖరరెడ్డి కుటుంబానికే దక్కుతుంది.

## నా రాజీనామాను ఆమోదించండి..

**మరో సారి స్పీకర్ కు గంటా శ్రీనివాస్ వినతి..**



విశాఖపట్నం, ప్రజాపాలన ప్రతినిధి: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ప్రభావం చూపించింది. వైసీపీ పాలన వల్లే రాష్ట్రంలోని ప్రభుత్వ సంస్థలు ప్రైవేటుపరం అవుతున్నాయని ప్రతిపక్షాలు తీవ్ర వ్యాఖ్యలు చేశాయి. ఈ క్రమంలో టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ గతంలో రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఆయన రాజీనామాను స్పీకర్ ఆమెదించలేదు. దీంతో ఆయన మరోసారి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తన రాజీనామాను ఆమోదించాలని స్పీకర్ ను కోరారు. రాజీనామా ఆమోదిస్తే స్టీల్ ప్లాంట్ అంశం ప్రధాని దృష్టికి వెళ్ళే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రధాని మోడీ విశాఖ పర్యటన నేపథ్యంలో ఈ అంశం తెరపైకి రావడం గమనార్హం. టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ నివాసంలో స్టీల్ ప్లాంట్ పరిరక్షణ సమితి నేతలు భేటీ అయ్యారు. స్టీల్ ప్లాంట్ గుర్తింపు సంఘ ప్రెసిడెంట్ ఆదినారాయణ, సీఐటీయూ నేత అయోధ్య రామ్, అన్ని సంఘాల నేతలతో పాటు హాజరైన టీడీపీ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. విశాఖ పర్యటన నేపథ్యంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ను**(మిగతా 2లో..)**

## నేటి నుండి పాపికొండల షికారు



గోదావరి, ప్రజాపాలన ప్రతినిధి: ప్రకృతి అందాల మధ్య గోదావరి నదిపై పడవ ప్రయాణం మళ్లీ మొదలైంది. గోదావరికి వరదలు తగ్గడంతో పాపికొండల విహార యాత్రను మళ్లీ ప్రారంభించేందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ అనుమతిచ్చింది. దీంతో గోదావరి అలలపై సాగే బోటు ప్రయాణం నేటి నుంచి మొదలయ్యింది. దేవీపట్నం మండలం పోచమ్మగండి ఆలయం నుండి పాపికొండలు విహార యాత్రను నేటి నుండి అధికారులు ప్రారంభించారు. అయితే ఇటీవలి వరదలకు సుమారు మూడు నెలల పాటు పాపికొండల యాత్ర ఆగిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం నదిలో నీటి మట్టం తగ్గడంతో యాత్రను మళ్ళీ అధికారులు ఏర్పాట్లు చేశారు. రెండు ప్రభుత్వ బోట్లలో సుమారు 100 మంది పర్యాటకులను సేఫ్టీ ప్రికాషన్ తో పాపికొండల తీరం దర్శించడానికి పయనం అయ్యాయి. అధికారులు పర్యవేక్షణ లో పర్యాటకులు పయనం అయ్యారు. దీంతో గండిపోచమ్మ బోట్ పాయింట్ వద్ద మళ్ళీ పర్యటక సందడి వాతావరణం నెలకొంది.అయితే ముందుగా ఈ మేరకు అధికారులు గోదావరిలో బోట్ ట్రయల్ రన్ నిర్వహించారు. గండిపోశమ్మ ఆలయం వద్ద పర్యాటకులు బోటెక్కడానికి వీలుగా పంటు ఏర్పాటుచేశారు. పోచమ్మగండి వద్ద బోట్ల పర్యాటక ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల పర్యాటకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.గతంలో సంక్రాంతి తర్వాత పాపికొండల యాత్రను నిలిపేసేవారు.. నదిలో నీటిమట్టం తగ్గడంతో ఇసుక దిబ్బలకు తగిలి బోట్లు మధ్యలోనే నిలిచిపోయే ప్రమాదం ఉండడంతో యాత్రను ఆపేసేవారు. అయితే, పోలవరం వద్ద ఎగువ కాఫర్ డ్యామ్ నిర్మాణంతో పాపికొండల్లో గోదావరి నీటిమట్టం బాగా పెరిగింది. దీంతో వేసవిలోనూ కొనసాగించాలని ఈ ఏడాది మొదట్లోనే అధికారులు నిర్ణయించిన సంగతి తెలిసిందే.

## అమెరికాలో భారతీయుల హవా

**సబా హైదర్‌ను బరిలో నిలిపిన బైడెన్**



అమెరిరా రాజకీయాల్లో భారతీయులు ఇప్పటికే కీలకపాత్ర పోషిస్తున్నారు. చాలా మంది గవర్నర్లుగా, కాంగ్రెస్ సభ్యులుగా, సెనెటర్లుగా, మేయర్లుగా సత్తా చాటుతున్నారు. భారత మూలాలున్న కమలా హారిస్ ఏకంగా అమెరికా ఉపాధ్యక్షురాలుగా నియమితుల య్యారు. కమలా హ్యారిస్ స్ఫూర్తితో ఎందరో భారతీయ యువతీ యువ కులు అమెరికా రాజకీయాల్లో వచ్చేందుకు ఉత్సాహం చూపుతు న్నారు. తాజాగా గజియాబాద్‌కు చెందిన సబా హైదర్.. కౌంటీ ఎన్ని కల్లో ఆరంగేట్రం చేశారు. భారత సంతతికి చెందిన సబా హైదర్.. ఇల్లినాయిస్‌లోని డ్యూపేజ్ కౌంటీ నుంచి రాష్ట్ర బోర్డు ఎన్నికల బరిలో నిలిచింది. ఈమె అభ్యర్థిత్వాన్ని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నామినేట్ చేశారు. డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా సబా హైదర్ ఎన్ని కల్లో పోటీ చేస్తున్నారు. ఇవాళ జరగనున్న ఎన్నికలో దాదాపు 10 లక్షల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. రాష్ట్ర స్థాయి బోర్డులో 19 మంది సభ్యులుండగా.. 11 మంది డెమోక్రాట్లే. ఈ ఎన్నికల్లో సబా విజయం సాధిస్తే డిసెంబర్‌లో పదవీ విరమణ చేయనున్న అమీ షావేజ్ స్థానంలో నియమితులవుతారు.సబా స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని గజియాబాద్. బీఎస్సీలో గోల్డ్ మెడల్ సాధించింది. అలీఘడ్ యూనివర్శిటీ నుంచి ఎమ్మెస్సీ పూర్తి చేసిన తర్వాత 2007 లో ఉన్నత విద్య కోసం అమెరికాలోని చికాగో వచ్చారు. కమ్యూనిటీ ఆర్గనైజర్‌గా డ్యూపేజ్ కౌంటీ ప్రజలకు తలలో నాలుకలా మారారు. కరోనా వ్యాప్తి సమయంలో సబా హైదర్ ఎంతో మందికి తన సామాజిక సేవతో ఆదుకుని దగ్గరయ్యారు. కమ్యూనిటీ ఆర్గనైజింగ్‌తోపాటు చిరు వ్యాపారవేత్తగా రాణిస్తున్న సబా హైదర్‌కు ఇద్దరు పిల్లలు. హెల్త్ అండ్ వెల్‌నెస్ రంగంలో గత దశాబ్దకాలంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.




- అల్ప సంఖ్యాకులైన అగ్రవర్ణాలు ఓటును అడుక్కుంటారు
- దయార్థ హృదయులైన బహుజనులు వారికి ఓటేస్తారు
- అత్యధిక జనాభా గలిగిన బహుజనులు సమస్యలు తీర్చమని అగ్రవర్ణాలను అడుక్కుంటారు
- అధికారంలో ఉన్న అగ్రకుల నాయకులు వీటిని పెడచెవిన పెట్టి, ఏళ్ల కొద్దీ సమస్యలను దాటవేస్తారు
- ఇదీ మన 75 సంవత్సరాల ప్రజాస్వామ్యం




## జింబాబ్వేపై భారత్ ఘనవిజయం



ఆస్ట్రేలియాలో జరుగుతున్న టీ20 వరల్డ్ కప్ లో టీమిండియా సెమీస్ ప్రత్యర్థిని ఖరారు చేసుకుంది. నేడు సూపర్-12 దశ గ్రూప్-2లో జరిగిన చివరి లీగ్ మ్యాచ్ లో భారత్ 71 పరుగుల తేడాతో జింబాబ్వేపై ఘనవిజయం సాధించింది. ఈ విజయంతో గ్రూప్ టాపర్ గా నిలిచిన టీమిండియా... గ్రూప్-2లో రెండో స్థానంలో ఉన్న ఇంగ్లండ్ తో సెమీస్ లో తలపడనుంది. ఈ మ్యాచ్ నవంబరు 10న అడిలైడ్ లో జరగనుంది జట్టులో ర్యాన్ బర్ల్ 35, సికిందర్ రజా 34 పరుగులు చేశారు. మిగతా బ్యాట్స్ మెన్ విఫలమయ్యారు. టీమిండియా బౌలర్లలో అశ్విన్ 3, షమీ 2, పాండ్యా 2, భువనేశ్వర్ కుమార్ 1, అర్షదీప్ సింగ్ 1, అక్షర్ పటేల్ 1 వికెట్ తీశారు.

**ఆశ్విన్‌కు రెండు వికెట్లు.. జింబాబ్వే 111/9**

15 ఓవర్ వేసిన ఆశ్విన్ తన ఖాతాలో మరో రెండు వికెట్లు వేసుకున్నాడు. తొలి బంతికి మసకద్జాను ఔట్ చేసిన ఆశ్విన్ నాల్గో బంతికి రిచర్డ్ నగరవను పెవిలియన్‌కు పంపాడు. దీంతో జింబాబ్వే 8 వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. క్రీజులో సికందర్ రజా, టెండై చటారా ఉ న్నారు.

**కష్టాల్లో జింబాబ్వే.. 35/5**

7 ఓవర్లకు ముగిసే సరికి జింబాంబ్వే 35 పరుగులకు 5 వికెట్లు కోల్పోయి కష్టాలో పడింది. వెస్లీ మాధేవెరే (0), క్రెయిగ్ ఎర్విన్ (13), రెగిస్ చకబ్వా (0), సీన్ విలియమ్స్(11),టోనీ మునియోంగా (5) పరుగులకే పెవిలియన్‌కు చేరారు. ప్రస్తుతం క్రీజులో సికందర్ రజా, ర్యాన్ బర్ల్ ఉ న్నారు.

**రెండో వికెట్ కోల్పోయిన జింబాబ్వే**

185 పరుగుల లక్ష్య చేధనలో రెండో వికెట్ కోల్పొయింది. అర్షదీప్ బౌలింగ్లో చకబ్వా బౌల్డ్ అయ్యాడు. ప్రస్తుత జింబాబ్వే 3 ఓవర్లకు 5 పరుగులు చేసింది. క్రీజులో క్రెయిగ్ ఎర్విన్, సీన్ విలియమ్స్ ఉన్నారు.

**తొలి వికెట్ కోల్పోయిన జింబాబ్వే**

185 పరుగుల లక్ష్య చేధనలో జింబాబ్వే తొలి ఓవర్‌లోనే మొదటి వికెట్ కోల్పొయింది. తొలి ఓవర్ వేసిన భూవి మాధేవేరేని మొదటి బంతికే పెవిలియన్‌కు పంపాడు. ప్రస్తుతం క్రీజులో రెగిన్ చకబ్వా,క్రెయిగ్ ఎర్విన్ ఉన్నారు.

**బాబ్వే టార్గెట్ 185**

టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 184 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు.**(మిగతా 2లో..)**

# చట్టాల గురించి ప్రజలకు అవగాహన... న్యాయ సహాయం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణా సారిక





మచిలీపట్నం కలెక్టరేట్ : నవంబర్ 06 ప్రజాపాలన: న్యాయసేవా అధికార సంస్థ ద్వారా చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు న్యాయ సహాయం అందిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి అరుణా సారిక అన్నారు. 'నల్సా' పథకం 2015 (పేదరిక నిర్మూలన పథకాలు కార్యసాధనకై ఆచరణ) ఆంధ్రప్రదేశ్ న్యాయసేవాధికార సేవాసంస్థ, కృష్ణా జిల్లా యంత్రంగం, సంయుక్త ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, జాతీయ న్యాయసేవాధికార సేవా సంస్థ, రాష్ట్ర న్యాయసేవాధికార సేవా సంస్థల ఆదేశాల మేరకు నూతన తరహా న్యాయ సేవల శిభిరం మచిలీపట్నం లోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో ఆదివారం ఉదయం నిర్వహించారు. జిల్లాలో పేదరిక నిర్మూలనకు అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు, లభ్యత ప్రజలకు చేరువయే లక్ష్యంగా ఈ శిబిరం ఏర్పాటుకు ప్రాధాన్యత సంతరించుకుంది. వందే మాతరం ప్రార్ధన గీతం తర్వాత వేదికపై ఉన్న అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి లీగల్ సర్వీసెస్ క్యాంపు మాడ్యుల్‌ను ప్రారంభించారు. జిల్లా న్యాయసేవాధికార సేవా సంస్థ కార్యదర్శి ఎ. పద్మ న్యాయసేవాధికార సేవా సంస్థ సేవలను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ వయోవృద్ధులు వారికి న్యాయ సహాయం గూర్చి వివరించారు. తర్వాత పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.వి. వరదరాజులు మాట్లాడుతూ, పేదరిక నిర్మూలన పథకాలు అర్హులందరూ అందిపుచ్చుకోవాలన్నారు. 2006 లో పారా లీగల్ వలంటీర్ వ్యవస్థ వచ్చిందని వారితోనైనా సమస్య చెప్పుకొని తద్వారా న్యాయసహాయం కొరవచ్చన్నారు. అనంతరం మొదటి అదనపు న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు మాట్లాడుతూ, న్యాయాన్ని దిక్కరించే అధికారం ఎవరికీ లేదని, పేద వారికి లీగల్ రైడ్స్‌పై అవగాహన కల్పించేందుకు ఉచితంగా న్యాయసహాయం పొందేందుకు వీలుగా జాతీయ, రాష్ట్ర, జిల్లాస్థాయిల్లో న్యాయసేవా సదన్ సంస్థను ఏర్పాటు చేశామన్నారు. న్యాయవాదులు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పేదలకు సేవలు అందించాలని పిలుపునిచ్చారు. సేవలకు అర్హులైన వారు, కక్షిదారులు పైసా ఖర్చు చేసుకోకుండా ఉచిత సేవలు పొందాలని కోరారు. అందుకుగానూ న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. దేశంలో ప్రతి మహిళకు ఎస్సీ, ఎస్టీలకు, కార్మికులకు, దివ్యాంగులకు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని పెట్టుకునే హక్కు ఉందన్నారు. ఆర్టికల్ 39-ఏ ద్వారా ప్రతి ఒక్కరికీ న్యాయం పొందే హక్కు కల్పించిందన్నారు. ఇది పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో 1995లో న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉచిత న్యాయ సేవలు పొందే వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, ప్రతి జిల్లాలో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం ఉందన్నారు. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ, తల్లితండ్రుల సంరక్షణ, జన్మనిచ్చినవారికి ప్రాధాన్యత ఇవ్వడం అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తర్వాత జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్వి. రామాంజనేయలు మాట్లాడుతూ, పేదవారుగా పుట్టడం శాపం కాదని, ఏ ప్రయత్నం చేయకుండా నిరుపేదలుగా జీవితాంతం మిగిలిపోవడం దారుణమన్నారు. వృద్ధులు అంటే అపార అనుభవం, మేధస్సుకు రిజర్వాయర్ వంటివారని పోల్చారు. రాజ్యాంగంలో పొందుపర్చిన 14, 15 అధికరణం అందరూ సమానమే అని సూచిస్తుందన్నారు. 21 వ అధికరణం ప్రకారం అందరికి జీవించే హక్కు ఉందన్నారు. మహిళల కోసం దిశా చట్టం వచ్చిందని దిశా యాప్ ద్వారా ఆపదలో ఉన్న వారిని తక్షణమే కాపాడే సేవలు తమ శాఖలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వ పథకాలను గూర్చి డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి ఎస్ కె ప్రసాద్, వికలాంగుల సంక్షేమ శాఖ రాంకుమార్, మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి ఎస్ ఆర్ కె ప్రసాద్ ప్రభుత్వ అందిస్తున్న పథకాలు గూర్చి వివరించారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ 8 మందికి ఒక్కొక్కరికి 63 వేలు 5 లక్షల 4 వేలు మెగా చెక్కును లబ్ధిదారులకు అందించారు. శ్రీనిధి జీవనోపాధి 50 లక్షలు, ఇంటిగ్రిటెడ్ చైల్డ్ దేవోలోప్మెంట్ వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద పలు కిట్లను బాలింతలకు గర్భిణీలకు అందించారు. వికలాంగుల సంక్షేమ శాఖ బెజవాడ మోహనసాయకు ల్యాప్ టాప్ అందించారు. అలాగే పలువురికి వినికిడి సాధనాలు, టచ్ మొబైల్స్ అందచేశారు

**ఆకట్టుకున్న స్టాళ్లు**

లీగల్ సర్వీసెస్ క్యాంపు మాడ్యుల్ లో భాగంగా ప్రభుత్వ స్టాళ్లను ఆయా శాఖల అధికారులు ఏర్పాటు చేశారు. న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సేవలను వివరిస్తూ ఒక స్టాల్, స్త్రీశిశు సంక్షేమ శాఖ , ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలు, వికలాంగ సంక్షేమ శాఖ , రెవెన్యూ, , డి ఎం హెచ్ ఓ హెల్త్ క్యాంపు, క్రైమ్, దిశా సాస్ అవగాహన , డి ఆర్ డి ఏ స్టాల్ , సమగ్ర శిక్ష అభియాన్, చేనేత కలంకారీ తదితర స్టాళ్లను అధికారులు ఏర్పాటు చేసారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు, పథకాలు, కార్యక్రమాల గురించి వివరించారు. స్టాళ్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణా సారికా, మొదటి అదనపు న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు సందర్శించి అందుతున్న సేవలను తెలుసుకున్నారు.

# గుట్కా మైనింగ్ మాఫియాలతో జగన్ ప్రభుత్వం దోచుకుంటుంది

## తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.వి ఆంజనేయులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 6 (ప్రజా పాలన ప్రతినిధి): గుట్కా మైనింగ్ మాఫియాలతో జగన్ ప్రభుత్వం దోచుకుంటుందని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ఘాటుగా విమర్శించారు. ఆదివారం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి.వి ఆంజనేయులు ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జి.వి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ప్రభుత్వ అండదండలతో ఇసుక, రేషన్, గుట్కా, మైనింగ్ మాఫీయాలతో పాటు ప్రభుత్వ ఆస్తులను దోచుకోవటానికి వైసిపి ఎమ్మెల్యేలు పోటీపడుతున్నార న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గాని, అధికారులు గాని, తమకు ఏమి తెలియనట్లు వ్యవహరిస్తున్నారని, ప్రజల్ని మభ్య పెట్టి కాలం వెల్లబోస్తున్న ముఖ్యమంత్రి జగన్ కి ప్రజలు తిరస్కరించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు. మాఫియాలలో తిమింగలాలను వదిలేసి చిన్న చిన్న వాళ్ళని పట్టుకొని కాలం వెల్ల బుస్తున్నారన్నారు. వైసిపి ఎమ్మెల్యేలు, మంత్రులు దగ్గర ఉండి తెలంగాణ మద్యాన్ని విక్రయించటం, ప్రశ్నించే వారి పై అక్రమ కేసులు పెట్టటం, టిడిపి నాయకుల పై దాడులు చేయటం చూస్తుంటే, జగన్ ప్రభుత్వాన్ని చూసి ప్రజలు అసహించు కుంటున్నారన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో అతి తక్కువ ధరకు ప్రజలకు ఇసుకను అందిస్తే, ఇప్పుడున్న ప్రభుత్వం ఇసుకతో కొన్ని వేల కోట్లు దోచుకుంటుందన్నారు. అలాగే గత ప్రభుత్వం లో సామాన్యుడు ఇళ్ళు కట్టుకోవాలనుకుంటే ఒక యూనిట్ కు లక్షన్నారా వరకు ఖర్చు అయ్యేదని, అదే ఇప్పుడున్న ప్రభుత్వం లో పేదవాడు ఇళ్ళు కట్టాలి అనుకుంటే యూనిట్ కి దాదాపు మూడు లక్షల వరకు ఖర్చు అవుతుందన్నారు. ఈ ప్రభుత్వంలో కనీసం పేదవాడు ఇల్లు కూడా కట్టుకునే పరిస్థితి లేకండా పోయిందన్నారు. వైసిపి ఎమ్మెల్యేలు పేద కుటుంబాలను ఆదుకోవాలని వారికి గృహాలు, మరుగు దొడ్లు నిర్మించాలన్న ఆలోచన కూడా లేకుండా యధాతథంగా దోచుకుంటున్నారన్నారు. మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి ప్రతి గ్రామంలో మద్యం షాపులు పెట్టి నాసిరకం మద్యాన్ని సరఫరా చేసి పేద ప్రజల ప్రాణాలను బలిదీసుకుంటున్నార న్నారు. ఈ ప్రభుత్వం స్వార్ధ ప్రయోజనాల కోసం రెవెన్యూ, పోలీసు, ప్రభుత్వ యంత్రరంగాన్ని నిర్వీర్యం చేయటం ఈ ముఖ్యమంత్రికె చెల్లిందన్నారు. ప్రభుత్వ భూములు, వాగులు, వాగు పోరంబోకులు, పంట కాలువలు ఆక్రమించుకుంటున్న వైసిపి నాయకులకు ప్రజలు తొందరలోనే బుద్ధి చెబుతారన్నారు.నందిగామ లో నారా చంద్రబాబు పై జరిగిన రాళ్ళ దాడి, విశాఖపట్నంలో అయ్యన్న పాత్రుడుని, ఆయన కుమారుడు రాజేష్ ని అక్రమ అరెస్ట్ ల పై తీవ్రంగా ఖండించారు. ఈ ప్రభుత్వం ఇలాగే వ్యవహరించుకుంటూ పోతుంటే, రాబోయే రోజుల్లో ప్రజలు వైకాపా నాయకులను రోడ్ల మీద కూడా తిరగనీయరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర తెలుగురైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మొహమ్మద్ రఫీ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాదయాత్ర నిర్వహించి పేద ప్రజల సమస్యలు తెలుసుకుని వారి సమస్యలకు పరిష్కారం



గుడివాడ ప్రజాపాలన ప్రతినిధి నవంబర్06: అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని గుడివాడ వైసిపి నాయకులు విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన పాదయాత్ర ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గుడివాడ వైసిపి కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా నాయకులు మండలి హనుమంతరావు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి లు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేక ఇబ్బందులకు గురిచేసిన పేద ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్రమంతా పాదయాత్ర నిర్వహించి, అధికారంలోకి వచ్చిన అనంతరం వారి సమస్యలను పరిష్కరిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని వైసిపి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చుండూరు శేఖర్, కొంకితల ఆంజనేయ ప్రసాద్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, మైనార్టీ నాయకులు బాజీ, ఎస్సీ నాయకులు మెండ చంద్రపాల్ పాల్గొన్నారు.

## జోగి రమేష్ తక్షణమే రాజీనామా చేయాలి: మచిలీపట్నం జనసేన పార్టీ డిమాండ్



మచిలీపట్నం టౌన్ : నవంబర్ 06 ప్రజాపాలన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై అవాకులు చివాకులు పేలిన జోగి రమేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని మచిలీపట్నం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ బండి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటం గ్రామంలో ఏకపక్షంగా ఇల్లు కూల్చివేత దుర్మార్గం చర్యని అన్నారు. జోగి రమేష్ పవన్ కళ్యాణ్ గారిపై వ్యాఖ్యలు చేయడం సరి కాదని అన్నారు.బూతుల మంత్రిగా జోగి రమేష్ అగ్రస్థానంలో ఉన్నారని బండి రామకృష్ణ దుయ్యపట్టారు. కృష్ణా జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లంకెశెట్టి బాలాజీ మాట్లాడుతూ సర్కస్ లో బఫ్ఫ్ కి జోగి రమేష్ కి తేడా లేదని హేళన చేశారు. గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఎన్ని ఇల్లు నిర్మించి ప్రజలకు అందించేరో చెప్పాలని బాలాజీ ప్రశ్నించారు. ఏ మండలంలోనైనా జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయగలిగావా అని ఆయన ప్రశ్నించారు. హర్ష కాలేజీ వద్ద ఉన్న ప్రమాదకరమైన రోడ్డుని పూర్తి చేయడంలో మీ ప్రభుత్వ వైఫల్యం కాదఆని ఆయన ప్రశ్నించారు. అన్ని మండలాల్లో అవినీతితో పెడన నియోజకవర్గం జోగి అనుచరులతో నిండిపోయిందని బాలాజీ అన్నారు. "జిల్లా ఉపాధ్యక్షుడు వంపు గడవల చౌదరి" మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ కి కేటాయించిన నిధులన్నీ పక్క దారి పట్టయని అని అన్నారు. కనీసం బస్సు రాని ఇప్పటం గ్రామంలో 120 అడుగుల రోడ్డు వేస్తామని చౌదరి అన్నారు.పెదయదర సర్పంచి మండల పార్టీ అధ్యక్షులు గల్లా తిమోతి మాట్లాడుతూ పెడన బందరు నియోజకవర్గాల్లో సర్పంచులు పరిపాలన పూర్తిగా స్తంభించిపోయిందని విద్యుత్ బిల్లులు చెల్లించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జోగి రమేష్ కి గ్రామాలలో ఇవి కనిపించడం లేదా అని తిమోతి ప్రశ్నించారు. దాల్వ నీరు ఇవ్వకపోతే జనసేన పార్టీ తరఫున రైతులు పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ సంయుక్త కార్యదర్శి జున్ను నాగరాజు చంటి, చక్రి, వడ్డీ చిరంజీవి ఎస్ శివ యశ్వంత్ తోట రాజేష్ ఎండి సమీర్, కర్రి మ్మహేష్,మైఖేల్ భాస్కరరావు, కుమారి తదితరులు పాల్గొన్నారు

## నా రాజీనామాను ఆమోదించండి..

(మొదటి పేజీ తరువాయి)

ఆపాలని ప్రధానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. ఒక వేళ ప్రధానిని కలిసే అవకాశం రాకుంటే నిరసన చేపట్టాలని నిర్ణయించారు.కాగా.. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం గతం లో గంటా శ్రీనివాస్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. ఈ నెల 11న ప్రధాని విశాఖలో పర్యటించనున్నారు. ఈ సమయంలో స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగుతుందని ప్రధాని ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరిగితే నిర్వాసితులు కూలీలుగా మారతారని వెల్లడించారు. కార్మికులు చేస్తోన్న పోరాటంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా న్యాయపరమైన సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజా ఉద్యమంగా మార్చితే ప్రభుత్వాలు దిగిరాక తప్పదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.కాగా.. ఈ నెల 11న ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నంలో పర్యటన నేపథ్యంలో అధికారులు అలర్ట్ అయ్యారు. 11న సాయంత్రం 5 గంటలకు పీఎం విశాఖ చేరుకోనున్నారు. సీఎం జగన్, గవర్నర్ బిశ్వభూషణ్ తో పాటు పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు వచ్చే అవకాశం ఉంది. 12న ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో బహిరంగ సభలో ప్రధాని మాట్లాడనున్నారు. సభకు కనీసం లక్ష మందిని తరలించేందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

## జింబాబ్వేపై భారత్ ఘనవిజయం

(మొదటి పేజీ తరువాయి)

కేఎల్ రాహుల్ 51, సూర్యకుమార్ 59, పాండ్యా 30 పరుగులు చేశారు. విరాట్ 26, రోహిత్ 15 , పంత్ 3 పరుగులు మాత్రమే చేశారు. దీంతో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 184 పరుగులు చేసింది. జింబాబ్వే బౌలింగ్‌లో సీన్ విల్లియమ్స్ 2, రిచర్డ్ నగరవా, బ్లెస్సింగ్ ముజార్బాని, సికందర్ రాజా తలో వికెట్ తీసుకున్నారు.

**భారత్ 129/4**

టీ20 వరల్డ్ కప్‌లో భారత్, జింబాబ్వే జట్ల మధ్య జరుగుతోన్న చివరి లీగ్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన టీమిండియా బ్యాటింగ్ ఎంచుకుంది. భారత ఓపెనర్ కేఎల్ రాహుల్ 35 బంతుల్లోనే 51 పరుగులు 3 ఫోర్లు, 3 సిక్సులున్నాయి. కెప్టెన్ రోహిత్ శర్మ (15), విరాట్ కోహ్లీ (26), రిషబ్ పంత్ (3) పరుగులకే వెనుదిరిగారు. ప్రస్తుతం భారత్ స్కోరు 17 ఓవర్లలో 4 వికెట్లకు 137 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ (24 బ్యాటింగ్), హార్దిక్ పాండ్యా (9 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.

**టాస్‌గెలిచి బ్యాంటింగ్ ఎంచుకున్న భారత్**

ఇప్పటికే గ్రూప్-2 నుంచి సెమీస్ బెర్తు ఖరారు చేసుకున్న టీమిండియా సూపర్-12లో తమ ఆఖరి మ్యాచ్‌లో జింబాబ్వేతో తలపడుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ రోహిత్ శర్మ తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఈ మ్యాచ్‌తో టీమిండియా కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ తుది జట్టులో చోటు దక్కించుకున్నాడు.

**భారత్ :** కేఎల్ రాహుల్, రోహిత్ శర్మ(కెప్టెన్), విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్(వికెట్ కీపర్), అక్షర్ పటేల్, రవిచంద్రన్ అశ్విన్, భువనేశ్వర్ కుమార్, మహమ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్.

**జింబాబ్వే :** వెస్లీ మాధేవెరే, క్రెయిగ్ ఎర్విన్(కెప్టెన్), రెగిస్ చకబ్వా(వికెట్ కీపర్), సీన్ విలియమ్స్, సికందర్ రజా, టోనీ మునియోంగా, ర్యాన్ బర్ల్, టెండై చటారా, రిచర్డ్ నగరవ, వెల్లింగ్టన్ మసకద్జా, బ్లెస్సింగ్ ముజరబానీ.

## లంచాలు ఇచ్చే వారి మీద కేసు నమోదు చేయాలి



గోకవరం నవంబర్ 6: ప్రజాపాలన ప్రతినిధి: లంచాలు ఇచ్చే వారి మీద కూడా కేసు నమోదు చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులి ప్రసాద్ అన్నారు ప్రభుత్వ అధికారులతో పనిచేయించుకోవడం మన హక్కు అటువంటి హక్కును తుంగలో తొక్కి లంచాలు ఎర చూపించి అధికారులతో తప్పుడు పనులు చేయిస్తున్నారు వాళ్లకు కావల్సిన తప్పుడు పనులు చేయడం కోసం వేలకు వేలు రూపాయలు లంచాలుగా ఇస్తున్నారు ప్రభుత్వం అధికారులకు నెలనెలా జీతాలు ఇచ్చిదే ప్రజలకు సేవ చేయడం కోసం ఖర్చు పెడుతున్నది అటువంటప్పుడు అధికారులకు లంచాలు ఎందుకు ఇస్తున్నారు ప్రభుత్వం దృష్టిలో లంచం తీసుకోవడం ఎంత నేరమో ఇవ్వడం కూడా అంతే నేరం మరి అటువంటప్పుడు అధికారులకు లంచాలు ఇచ్చేటువంటి వారిపై ఎందుకు కేసులు నమోదు చేయడం లేదు వాళ్లు అవసరానికి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు వాళ్ళ అవసరం తీరకపోతే ఏసీబీ దాడులు పోలీస్ కేసులని అంటూన్నారు లంచాలు ఇచ్చిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలి లేనియెడల ఉద్యమం చేపడతామని పులి ప్రసాద్ అన్నారు

## ఎల్.ఐ.సి ఏజెంట్స్ నూతన కార్యవర్గం ఏర్పాటు

గోకవరం నవంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రమైన గోకవరంలో ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ గోకవరం బ్రాంచ్ మరియు ఏలేశ్వరం సాటిలైట్ ఆఫీస్ 5వ సర్వసభ్య సమావేశము ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి బొండాడ రామలింగేశ్వరరావు, వెల్లంపల్లి సుబ్బారావు(రాజా) ఆధ్వర్యంలో సత్య కృష్ణ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడమైనది.అధ్యక్షులు తోలి పలుకులు తర్వాత, కార్యదర్శి రాజా మాట్లాడుతూ గతించిన ఆర్ధిక సంవత్సరం యొక్క నివేదికను గౌరవ సభ్యుల హర్షధ్వనుల మధ్య నివేదించడం జరిగింది. మధ్యాహ్నం భోజన కార్యక్రమం అనంతరము గోకవరం బ్రాంచ్ మరియు ఏలేశ్వరం సాటిలైట్ ఎల్ఐసి ఏజెంట్లు 350 సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవంగా ఏలేశ్వరం నుండి కోరుకొండ నూకరాజు అధ్యక్షులుగా, గోకవరం నుండి కార్యదర్శిగా నాగారపు నాగరాజు,అడ్డతీగల నుండి కోశాధికారిగా పప్పల వెంకన్న దొర ఎన్నికైనారు. అనంతరం వీరిని దుస్సాలవలతో, పూలదండలతో ఘనంగా సన్మానించారు. గోకవరం ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ విద్యాసాగర్, ఏబీఎస్ ఎలిపే శ్రీనివాస్, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు చక్ర శ్రీను, సెక్రెటరీ విజయ్ మరియు ఏజెంట్స్ అభినందనలు తెలియజేశారు.

## తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో 10వ రోజు అన్న క్యాంటీన్



బాపట్ల జిల్లా ప్రజాపాలన నవంబర్. 6 :ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మగారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు 10వ రోజు దాదాపు 300 మంది నిరుపేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వీఎన్ఆర్ ప్లాజా బ్రోచర్ ఆవిష్కరణలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేట పట్టణంలోని ఎస్ఎస్ అండ్ ఎన్ కళాశాల మైదానం వెనక విందూ రెస్టారెంట్ అధినేత నరసింహ రావు నూతనంగా నిర్మించ తలపెట్టిన వీఎన్ఆర్ ప్లాజా బ్రోచర్ ను ఆదివారం శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం భూమిపూజ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డా. గజ్జల బ్రహ్మ రెడ్డి , డా. రామ లింగారెడ్డి , షేక్ కార్పొరేషన్ ఛైర్మన్ ఖాజా వలి మాస్టర్ ,కాకుమాను సదా శివ రెడ్డి ,పూనూరు కోటిరెడ్డి ,ఎజ్రా ,సయ్యద్ ఖాదర్ బాష, గాబ్రియేల్ తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజాదరణ ఓర్వ లేకే వైసీపీ గుండాల రాళ్ల దాడి'

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 6 (ప్రజా పాలన ప్రతినిధి.) తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బాదుడే...బాదుడు సభలకు ప్రజల నుంచి వస్తోన్న ఆదరణ ఓర్వలేకనే వైసీపీ గుండాల రాళ్ల దాడి చేశారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు,తెలుగు యువత,తెలుగు విద్యార్థి,తెలుగు మహిళ నాయకులు విమర్శించారు.చంద్ర బాబు కాన్వాయ్ పై జరిగిన రాళ్ల దాడిని నిరసిస్తూ శివుడు బొమ్మ వద్ద కొబ్బరికాయలు కొట్టి, అంబెడ్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు.వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ రాష్ట్ర హెూంమంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు.తెలుగు యువత నాయకులు మాట్లాడుతూ రాళ్లు వేయించిన వారిని,రాళ్లు వేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో కుమ్మేత కోటి రెడ్డి,నాగూర్,దియ్య రామ కృష్ణ, పోనుగోటి శ్రీనివాస్ రావు,పులుకురి వెంకట్ రావు,వడ్లమూడి కిషోర్,ఏనుగంటి సాయి,మస్తాన్ వలి,అల్లబక్షు,చల్ల సుబ్బారావు,శ్యాం,మాబు,కనుమూరి లక్ష్మీ పాల్గొన్నారు.

## ఏపీ స్ఆర్టీసీ ఎస్సీ/ ఎస్టీ ఉద్యోగుల రాష్ట్ర కౌన్సిల్ సమావేశం



గోకవరం నవంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: ఏపీ ఎస్ ఆర్టీసీ ఎస్సీ / ఎస్టీ ఉద్యోగుల రాష్ట్ర కౌన్సిల్ విజయవాడ లో జరిగిన సమావేశం లో తూర్పు గోదావరి జిల్లా నుండి 4 డిపోల్లో ఉన్న ముఖ్యమైన నాయకులు పాల్గొన్నట్లు జిల్లా అధ్యక్షుడు పైడిమళ్ళ లక్ష్మణ్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి లు కిరణ్ బుజ్జి,నారాయణ పాల్గొని త్వరలో జరగనున్న రాష్ట్ర మహా సభలకు అందరూ సమాయత్తం కావాలని పిలుపనిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీల బ్యాక్ లాగ్ జూనియర్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని, పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీల అప్పీల్స్ అన్ని చూసి న్యాయం చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీల సమస్యలపై త్వరలో ఎం.డిని కలసి మెమొరాండం ఇవ్వబోతున్నట్లుతెలిపారు.జిల్లా నుండి రాష్ట్ర కార్యదర్శి లు వి. రాజ శేఖర్ బాబు, జేమ్స్ గోకవరం డిపో నుండి చీకట్ల వెంకటేష్ , రేవు రమేష్ బాబు , గుడ్ల రాజబాబు ఈ సమావేశం నకు హాజరు అయినట్లు లక్ష్మణ్ రావు తెలిపారు.

# ప్రజా సంకల్ప యాత్రలో.... జనం గుండె చప్పుడు విన్న జగనన్న

## నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి.)ప్రజా సంకల్ప పాదయాత్రతో.. జనం గుండె చప్పుడు స్వయంగా విన్న నేత మన జగనన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఆంధ్రప్రదేశ్ లో రాజకీయాల్లో చారిత్రాత్మకంగా మారిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్రకు బీజం పడి నేటికి ఐదు వసంతాలు పూర్తి అయిన సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేట వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మరియు ప్రకాష్ నగర్ లోని దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు,ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నవంబరు 6, 2017 ఇడుపులపాయ నుండి ప్రారంభమై, జనవరి 9, 2019 ఇచ్ఛాపురం వరకు సాగిందని, 14 నెలలు ఇలా ప్రజల కోసం పరితపించిన శ్రీ వైఎస్ జగన్మోహనరెడ్డి గారు పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారి గుండెల్లో దేవుడిలా ఉండిపోయారని తెలిపారు. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఎన్నికల్లో ఘన విజయం సాధించి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని, అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రశంసలు అందుకుంటున్నారని, సామాన్య జనానికి న్యాయం జరిగేలా, ఏ ఒక్కరు కూడా ఇబ్బందులు పడకుండా చర్యలు చేపడుతున్నారని, అధికారులను సైతం ఉరుకులు పరుగులు పెట్టించి సమస్యలు పరిష్కరిస్తున్నారని, జనం గుండె చప్పుడు స్వయంగా విన్న వైఎస్ జగన్ ని.. క్షేత్ర స్థాయిలో సమస్యలను గురించి, ప్రభుత్వ సారథిగా వాటిని పరిష్కరిస్తున్నారని అన్నారు.పాదయాత్ర సమయంలో జనం చెప్పిన సమస్యలు వింటూ, వారి కన్నీళ్లు తుడుస్తూ ముందుకు సాగారని, నేను ఉన్నానంటూ.. వారికి ఎనలేని భరోసా నిచ్చి, చదువు, ఆరోగ్యం కోసం కుటుంబాలు ఆస్తులు అమ్ముకునే పరిస్థితులను తాను చూశానని, ఖచ్చితంగా ప్రజలకు అండగా ఉంటానంటూ, వివక్షలేని పాలనను అందిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదిన వేడుకలు



పల్నాడు జిల్లా నరసరావుపేట నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి.)పల్నాడు జిల్లా పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదినం సందర్భంగా ఆదివారం నరసరావుపేట లోని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెదకూరపాడు నియోజకవర్గానికి చెందిన పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కోటా నాగ సుధీర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మొహమ్మద్ రఫీ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదిన సందర్భముగా భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భముగా నాయకులు మాట్లాడుతూ అయన ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనసారా కోరుకుంటున్నాం అన్నారు. కొమ్మాలపాటి శ్రీధర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే గొప్ప వ్యాపార వేత్తగా పేరు తెచ్చుకున్నారని, గతంలో ఆయన ఎమ్మెల్యే గా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని, ప్రజాసేవ కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. తిరిగి రాబోయే ఎన్నికల్లో మరలా ఎమ్మెల్యే గా గెలిచి, నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరుకుంటున్నాం అన్నారు.

## రాహుల్ గాంధీ పాదయాత్రలో మంద కృష్ణ మాదిగ

**ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్ లో మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి.): ప్రభాతదర్శిని, ప్రత్యేక- ప్రతినిధి:భారత్ జోడో యాత్ర చేపట్టిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని మెదక్ జిల్లా అల్లదుర్గ్ వద్ద మంద కృష్ణ మాదిగ కలిశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్ లో మద్దత్తు తెలపాలని, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని రాహుల్ గాంధీ ని మంద కృష్ణ మాదిగ కోరారు. ఎస్సీ వర్గీకరణ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ పలు సందర్భాల్లో ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చుకుందని,యూపీఏ ప్రభుత్వ హయాంలో జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ ను నియమించిందని, అనేక బహిరంగ సభల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కి మంద కృష్ణ మాదిగ గుర్తు చేశారు.రాహుల్ గాంధీని కలిసిన వారిలో %మీర్రా% రాష్ట్ర అధ్యక్షుడు తీగల ప్రదీప్ గౌడ్, %మీర్రా% జాతీయ నేత రాగటి సత్యం మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ ఉన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన సీనియర్ సిటిజన్ కు సన్మానంచేసిన మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య






జగ్గయ్యపేట నవంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి:నియో జకవర్గ ఆర్యవైశ్యుల కార్తీక వన సమారాధన కార్య క్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే శ్రీరా%శీ% రాజగో పాల్ (తాతయ్య) హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 65 సంవత్సరాల ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్లకు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదగా ఆత్మీయ స న్మానం నిర్వహించారు. కార్తిక వన సమారాధనలో పాల్గొన్న పిల్లలకు మహిళలకు సరదాగా ఆటల పోటీ లు, 15 మందికి లక్కీవినర్స్ కు అందజేశారు రోజం తా వినోదం సాంస్కృతిక కార్యక్రమాలతో అట్టహాసం గా ఈ కార్తీకమాస వన భోజనాలు నిర్వహించారు.జ గ్గయ్యపేట ఆర్య వైశ్యులు వసుదైక కుటుంబంలా అం దరూ కలిసిమెలిసి ఆదివారం నాడు వన సమారాధ నలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీశాసన సభ్యులు శ్రీరాం తాతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం బదరి నారాయణ, శ్రీరా%శీ% సుబ్బారావు, శ్రీరాం రామకృష్ణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కుమార్ రా జా, శ్రీరాం ధనంజయ్ (చినబాబు) శ్రీరాం సాయి ప్ర సాద్ , గెల్లా పూర్ణచంద్రరావు, నూకల సాంబశివరావు, చౌడవరపు జగదీష్, కొత్త పురుషోత్తం, తుమ్మే పల్లి గోపాల్, నూకల బాలకృష్ణ, చింత వెంకట శేషాన దం , గెల్లా రాము, నోమల రఘు, సూరె రాము,పి బాబ్జి, పాల్గొన్నారు.

## ఏనుగుల గుంపు స్వైర విహారం

చిత్తూరు జిల్లా: రామ కుప్పం మండలం, పీఎం తండాలో ఏనుగుల గుంపు స్వైర విహారం చేశాయి. రాగి, వరి పంటలను తిని.. తొక్కి పంటను నాశనం చేశాయి. ఏనుగుల గుంపు పంట పొలాలను నాశనం చేస్తున్నా.. అటవిశాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం గ్రామాల వైపు గానీ, దెబ్బతిన్న పంట పొలాలను చూడడానికి ఏ ఒక్క అధికారి రాలేదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన పంట పొలాలకు నష్ట పరిహారం చెల్లించాలని పీఎం తండా గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## ప్రజా సంకల్ప యాత్రకు నేటితో ఐదేళ్లు పూర్తి



జగ్గయ్యపేట నవంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధిఆనాడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్రకు నేటితో ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జగ్గయ్యపేట పట్టణం బస్టాం డు సమీపంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహా నికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది,అనంతరం కేక్ కట్ చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో జరుగుతున్న విప్ల వా త్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన యాత్రనే ప్రజా సంకల్పయాత్ర అని, జనం కష్టాలను స్వయంగా తెలు సుకున్న మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేడు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా గ్రామవార్డు సచివాలయాలను ఏర్పాటు చేశారని అన్నారు,ఇచ్చిన హామీల్లో 98 శాతం అమలు చేశారు అని,3468 కిలోమీటర్లు తన పాదయాత్రను కొనసా గించారని పాదయాత్రలో ప్రజల వద్దకు వెళ్లి వారి స మస్యలను స్వయంగా విని ఆ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇస్తూ మేనిఫెస్టోలో పెట్టి వారి సమస్య లకు పరిష్కారం చూపిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని తెలిపారు,అదేవిధంగా నియోజక వర్గం లో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కూ డా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల వింటూ వారి సమస్యలకు పరిష్కారం చూపుతున్నారని తె లి పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తు మ్మల ప్రభాకర్,హాఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్,పట్టణ యు వజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, అనుబంధ విభాగాల అధ్యక్షులు షేక్ మొహిద్దీ న్,ము సిని నాయకులు ఎక్స్ప్రెడ్ భాష,ఎన్ఎస్పి సైదా,బాల కోటి, శ్రీనివాస బ్రహ్మ%శీ%,తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో టీడీపీ నిరసన

ఎన్టీఆర్ జిల్లా: నందిగామలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పర్యటనలో రాళ్ల దాడిపై పోలీసుల నిర్లక్ష్య వైఖరిపై టీడీపీ నేతలు నిరసన చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే తంగిరాల స్వామ్య, టీడీపీ నాయకులు నందిగామ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ పోలీసులు కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని, దీని వేనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆరోపించారు. తాడేపల్లి ఆదేశాలప్రకారం పోలీసు వ్యవస్థ నడుస్తోందని విమర్శించారు. సోషల్ మీడియా చిన్న పోస్ట్ పెడితేనే స్పందించే సిఐడి అధికారులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కాన్వాయ్‌పై జరిగిన రాళ్లదాడిపై ఎందుకు స్పందించరని తంగిరాల సౌమ్య ప్రశ్నించారు.



# ప్రజాపాలన

## సంపాదకీయం

**సోమవారం 07, నవంబరు 2022**


## జి.యం ఆవాలకు అడ్డుకట్ట వెయ్యాలి

ఈ మధ్యకాలంలో మళ్లీ జన్యు మార్పిడి (జి.యం) విత్తనాలకు నూతన రూపంలో తెరలేచింది. గత ఏడెనిమిదేళ్లుగా వ్యాపారుల ఖజానాల్లో దాచిన జి.యం ఆవాల హైబ్రిడ్ విత్తనాలు విడుదల చేయబడే దశలోకి వచ్చాయి. జన్యు మార్పిడి విత్తనాల్ని నియంత్రించాలనీ, విత్తన కంపెనీల ఏకపక్ష వైఖరిని భరించేది లేదని గత ప్రభుత్వం మీద ఉద్యమించిన ఈనాటి దేశభక్తి ఛాంపియన్ పాలకులు, చాలా విషయాల్లో లాగానే కంపెనీ పెట్టుబడిదారులకు లొంగుబాటు ప్రదర్శించే దశకి ఇదొక నిదర్శనంగా మారింది. "మేక్ ఇన్ ఇండియా" నినాదాల డొల్లతనాన్ని విప్పి చూపబోతుందీ ఆవాల హైబ్రిడ్ ప్రహసనం. జి.యం పంట విత్తనాల ఆమోదయోగ్యత కోసం ఆబగా ఎదురు చూస్తున్న కంపెనీల పంట పండబోతున్నదని అర్ధమౌతూనే ఉంది. ప్రపంచ వాణిజ్య సంస్థ ముసుగుతో గుత్త సొమ్ము (మేధోపర హక్కుల చట్టం) రక్షణ వలయంలోకి నెట్టబడ్డ వ్యవసాయ సాంకేతికాలు, వివిధ బహుళజాతి కంపెనీలకు వ్యాపార సరకుగా మారాయి. రాను రాను 70 శాతం వ్యవసాయ ఉపకరణాల ఉత్పత్తి, అమ్మకం కేవలం మూడు (బేయర్ ం మాన్సెంటో, డౌ ం డూపాంట్, సింజెంటా ం కెమిచైనా) అతి పెద్ద పెట్టుబడిదారుల అదుపులోకి వెళ్ళాయి. ఈ కంపెనీలు ప్రపంచ వ్యవసాయాన్ని అనగా అతి కీలకమైన ఆహార రంగాన్ని శాసించే దశలోకి ఎదిగాయి. వీటి వార్షిక బడ్జెట్ చాలా దేశాల స్థూల జాతీయోత్పత్తుల కంటే ఎక్కువ. అమెరికా వంటి ధనిక దేశాల పాలనా రంగాన్ని ప్రభావితం చేసి, వివిధ ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా, ఐరోపా దేశాల సార్వభౌమత్వాన్ని ప్రజాస్వామ్య లక్షణాల్ని దిగజార్చుతూ వస్తున్నాయీ కంపెనీలు. అదిగో ఆ నేపథ్యంలో ప్రవేశ పెట్టబడ్డవే నూతన సాంకేతికాభివద్ధి పేరుతో వచ్చిన జి.యం విత్తనాలు. జన్యుమార్పిడి జీవులు. మొదట్లో పంట విత్తనాల్లోకి నూతన జన్యువుల ప్రవేశ పెడితే దిగుబళ్లు అనూహ్యంగా పెరగటమే గాక, పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ప్రయోజనం వుంటుందని ప్రచారం చేశారు. వేల మంది శాస్త్రవేత్తల్ని, భాషా నిపుణుల్ని వినియోగించి (వాషింగ్టన్ కేంద్రంగా) సామాన్యుల్ని నమ్మించగలిగారు. ఫలితంగా అమెరికా మొదలుకొని ఆస్ట్రేలియా వరకు "మాన్సెంటో కంపెనీ" రూపొందించిన జి.యం విత్తనాల మూలంగా మారిన స్థితి నెలకొన్నది. మొక్కజొన్న, సోయా చిక్కుడు, పత్తి, టమోటో వంటి పంటల విత్తనాలన్నీ కంపెనీల అదుపులోకెళ్లాయి. ఇదే వ్యవసాయ సమస్యలకు పరిష్కారమని నమ్మించి వివిధ దేశాలకు జి.యం. టెక్నాలజీల్ని పాకించారు. ఆ క్రమంలోనే 2001 నాటికి ఆర్థిక సంస్కరణల పాట నందుకొన్న భారతదేశ వ్యవసాయం లోకి మొదటి జన్యుమార్పిడి పంట – బి.టి పత్తి – ప్రవేశించింది. ఐదారేళ్లలో మొత్తం పత్తి విత్తనాలన్నీ ఏక జన్యువాధారిత బి.టి. హైబ్రిడ్‌లుగా మారాయి. మొదటితరం టెక్నాలజీల నుండి రెండు, మూడు తరాల జన్యుమార్పిడి టెక్నాలజీలతో పత్తి విత్తనాల్ని సొంతం చేసుకోగలిగాయి కంపెనీలు. బి.టి పత్తి విత్తనాల వల్ల దిగుబళ్లు అప్రతిహతంగా పెరిగాయని అంకెల గారడీలతో ప్రచారం చేశారు. పెరిగిన సాగు భూమి, రసాయనాల వాడకం, సాగునీరు వినియోగం వంటి వాటిని, పోగొట్టుకున్న ప్రయోజనకర జీవుల విలువను గుర్తించలేని వారిది నమ్మారు. నిజానికి బి.టి హైబ్రిడ్ విత్తనాలు వాడని చాలా దేశాల్లో పత్తి దిగుబళ్లు, ఉత్పాదకతలు భారతదేశం కంటే ఎక్కువనే సత్యాన్ని దాచిపెట్టారు. అలానే బి.టి టెక్నాలజీ కేవలం హైబ్రిడ్‌ల ద్వారానే విస్తరింపజేయటాన్ని సమర్థించి మోసం చేశారు. బి.టి పత్తి విత్తనాల్ని ప్రవేశింపజేసే దశలో దేశ క్యాబినెట్ సెక్రటరీగా పని చేసిన టి.ఎస్.ఆర్. సుబ్రహ్మణ్యన్ ఈ విషయాన్ని బయట పెట్టారు (ది హిందూ, 25-5-2017). ఆ కంపెనీలు తమ కృత్రిమ రసాయనాల అమ్మకం పెంపు కోసం, విత్తనాలపై పెత్తనం కోసం నూతన టెక్నాలజీల ముసుగుతో బి.టి కాటన్‌తో ప్రవేశించాయని తాము గుర్తించలేకపోయామని సుబ్రహ్మణ్యన్ వాపోయారు. కుట్రను ఆలస్యంగా గుర్తించిన నాటి పాలకపక్ష ప్రతినిధులు కొందరు మాన్సెంటో మహికో రూపొందించిన బి.టి వంగకు, బేయర్ కంపెనీ తయారు చేసిన బి.టి ఆవాలకు అనుమతి ఇవ్వలేకపోయాయని గుర్తు చేశారాయన. దేశంలోని ప్రముఖ శాస్త్ర పరిశోధనా సంస్థల నిపుణులు కొందరు, సామాజిక, పర్యావరణ అధ్యయన ఉద్యమకారులు బి.టి టెక్నాలజీల పేరుతో కంపెనీల గుత్త సొమ్ముగా మారుతున్న విత్తనాల ప్రమాదాన్ని బహిరంగ చర్చకు పెట్టారు. ఈ కంపెనీల అనైతికతను ఎండగడుతూ, ప్రపంచ దేశాలన్నీ ఆమోదించిన "కార్టజినా ఒప్పందానికి" వీరెంత ప్రమాదకారులో విప్పి చెప్పారు. జన్యు మార్పిడి టెక్నాలజీల్ని వంగ, ఆవాలు వంటి స్థానికతకు (మూలాలకు) నిదర్శనమైన విత్తనాల్లో ఎందుకు వాడకూడదో విశ్లేషించారు. అంతేగాదు, దేశ అత్యున్నత న్యాయస్థానం, నిపుణుల సహాయంతో చర్చించి... ఈ తరహా టెక్నాలజీల మంచి చెడ్డలు, దీర్ఘకాలిక ప్రభావాలు తెలిసే వరకు వాడకూడదని తీర్పిచ్చారు. ప్రభుత్వం నియమించిన ప్రత్యేక పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫార్సుల ప్రకారం జి.యం టెక్నాలజీల్ని శాస్త్రీయంగా అధ్యయనం చేయగల స్థానిక సంస్థలు రూపొందే వరకు కేవలం కంపెనీలిచ్చే సమాచారం ఆధారంగా విడుదల చేయొద్దని సూచించబడ్డది. అయినా మాన్సెంటో వంటి కంపెనీలు స్థానిక కంపెనీల అండతో కోర్టుల చుట్టూ తిరుగుతూ కాలం చెల్లిన తన టెక్నాలజీలకు రాయల్టీ వసూలు చేస్తూనే ఉన్నాయి. ప్రేక్షక పాత్ర వహిస్తున్న వ్యవసాయ మంత్రుల్ని మాయచేయగలిగాయి. తన నూతన తరానికి చెందిన జన్యు మార్పిడి పంట విత్తనాలకు అనుమతి ఇవ్వాల్సిందేనని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేశాయి. పైగా దేశీయ పరిశోధనా సంస్థల ద్వారా రూపొందించబడ్డ "బికనెరి నెర్మా" బి.టి పత్తి సూటి రకాల్ని రైతుల స్థాయికి వెళ్లకుండా ఆపింది మాన్సెంటో. అప్పటి పాలకులు, ప్రతిపక్ష పార్టీల ఒత్తిడికి, రైతు సంఘాల ఉద్యమాలకు తాత్కాలికంగా తలొగ్గి, నూతన జి.యం విత్తనాల ప్రవేశంపై మారిటోరియం విధించారు. అయినా కంపెనీల ఒత్తిడి ఆగలేదు. దానికి నిదర్శనమే నేటి ఢిల్లీ యూనివర్శిటీ వారి ముసుగుతో ప్రవేశింపజేసే జి.యం. ఆవాల హైబ్రిడ్.మరో హరిత విప్లవం ద్వారా రైతుల ఆదాయం రెట్టింపు చేయటం తమ లక్ష్యమని, అదీ సేంద్రీయ వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ పంటల సాగు విధానాల ద్వారానే సాధ్యమంటున్న ప్రస్తుత పాలకులు, తమ పాలనలో అనేక పిల్లిమొగ్గలు వేస్తూ వస్తున్నారు. విదేశీ పెట్టుబడిదారుల కోసం, దేశీయ (నీతి లేని) వ్యాపారుల కోసం తలుపులు తెరచే ఉన్నాయని చెప్పకనే చెప్తూ తమ ద్వంద్వ వైఖరిని నిస్సిగ్గుగా బయటపెడుతూ వస్తున్నారు. అందులో భాగమే ఇప్పుడు స్వదేశీ జి.యం ఆవాలకు పచ్చజెండా ఊపటం అనుకోవచ్చా! దేశభక్తిని అతిగా వొలకబోసే స్వదేశీ జాగరణ్ మంచ్‌లు కూడా నిస్సహాయులుగా మిగిలిపోయాయి.కంపెనీల ఆర్థిక దన్నుతో, తస్కరించిన జన్యువుల నేపథ్యంతో, అసంపూర్ణమైన అసంబద్ధమైన క్షేత్రస్థాయి అధ్యయనాలతో డా.దీపక్ పెంతల్ అనే ఢిల్లీ యూనివర్శిటీ శాస్త్రవేత్త (మాజీ వైస్ ఛాన్సలర్ కూడా) ఎన్నో కోర్టు అభ్యంతరాలను, సాటి శాస్త్రవేత్తల విమర్శలను లెక్క చేయకుండా రూపొందించిందే ఈ బి.టి లేక జి.యం ఆవాలు. ఇది వాస్తవానికి బేయర్ కంపెనీ రూపొందించిన దానికి నకలు. దీనికిప్పుడు "స్వదేశీ" అనే ముసుగు తొడిగారు. ఎక్కువ కలుపు మందులు వాడి సాగు ఖర్చును తగ్గించేందుకు ఇవి వెసులుబాటు కల్పిస్తాయట.

# మానవ తప్పిదాలకు కరువే లేదు...
# అధికారుల అలసత్వానికి బలవుతున్న నిండు ప్రాణాలు

**డా యం. సురేష్ బాబు, అధ్యక్షులు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్**

దేశంలో నిర్లక్ష్యం తాండవిస్తుంది. మానవ తప్పిదాలకు కొదవే లేదు. అనంతపురం జిల్లాలోని బొమ్మనహాల్ మండలం దర్గాహొన్నూరు ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ట్రాక్టర్‌పై విద్యుత్ తీగలు తెగిపడటంతో ఆరు మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. దర్గాహొన్నూరు గ్రామానికి చెందిన కూలీలు పొలంలో మొక్కజొన్న కంకులు కోతకు వెళుతుండగా విద్యుత్ మెయిన్ వైర్లు ఒక్కసారిగా తెగిపడ్డాయి. నాలుగు నెలల క్రింద శ్రీసత్యసాయి జిల్లా తాడిమర్రి మండలం చిల్లకొండయ పల్లిలో ఘోర ప్రమాదం జరిగింది. కరెంట్ కాటు ఆరుగురిని బలి తీసుకుంది. ఆటోపై విద్యుత్ తెగ పడిటంతో కరెంట్ షాక్ తగిలింది. మంటలు రావడంతో ఆటో తగలబడింది. కూలీ పనులకు వెళుతున్న ఐదుగురు మహిళలు సజీవ దహనమయ్యారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే కూలీలు చనిపోయారనే ఆరోపణలు వచ్చాయి. నిన్న రైల్లో తొక్కిసలాట పలువురికి తీవ్ర గాయాలు. మొన్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఎనిమిదిమంది యువకులు బలి. ప్రతి నెల కూలీలను తరలిస్తున్న ఆటో ప్రమాదంలో మరణించిన వారు, బోరు బావుల్లో పడి మరణిస్తున్న పిల్లలు. విహార యాత్రకు వెళ్లి విషాదాంతమైన బతుకులు. మొన్న మానవతప్పిదం వలన గుజరాత్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మోర్బి పట్టణంలో మచ్చూ నదిపై కేబుల్ బ్రిడ్జి ఒక్కసారిగా నదిలో కుప్పకూలింది. కిక్కిరిసిన సందర్శకులతో ఉన్న కేబుల్ బ్రిడ్జి ఒక్కసారిగా నదిలో కుప్పకూలిపోయింది. మోర్బీ పట్టణంలో మచ్చూ నదిపై ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పర్యాటకులు పెద్ద సంఖ్యలో నదిలో పడిపోయారు. ఈ ప్రమాదంలో 141 మంది దుర్మరణం పాలయ్యారు ఇంకా కొన్ని శవాలు బయటపడనున్నాయి. రెండు సంవత్సరాల క్రిందట పాపికొండలు సందర్శించడానికి వెళ్లి యాభయ్ మంది జలసమాధి అయ్యారు. పర్యావరణ ప్రమాదాలకు లెక్కేలేదు. విషవాయువులు పీల్చి అనంతవాయువులలో కలుస్తున్నారు. ఈ సంవత్సరం పారిశ్రామిక ప్రమాదాలు, విద్యుత్ ప్రమాదాలలో ముందు స్థానాలలో రెండు తెలుగు రాష్ట్రాలు. హైదరాబాద్ భోయిగూడ గుజిరీ గోదాములో జరిగిన అగ్ని ప్రమాదంలో బీహార్ రాష్ట్రానికి చెందిన పన్నెండు మంది మృత్యువాత పడ్డారు ఒకరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. దేశంలో పారిశ్రామిక ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా పారిశ్రామిక భద్రతా విధానాన్ని తీసుకురాకుండా, అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులకు మెరుగైన వసతి కేంద్రాలు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ వహించక పోవడంతో కార్మికుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. జాతీయ నేర గణాంకాల సంస్థ నివేదిక ప్రకారం భారత్‌లో 2019లో 22,442 విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోగా– 13,432 మంది చనిపోయారు. అందులో ఆంధ్రప్రదేశ్‌లో 908, తెలంగాణలో 735 మంది చొప్పున ఉన్నారు. ఇవికాక విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మరో 1,990 మంది ప్రాణాలు కోల్పోయారు. సగటున రోజుకు 43 మంది విద్యుత్ ప్రమాదాలకు బలవుతున్నారు. వీరిలో అధికశాతం చేతి వృత్తిదారులు, రైతులే కావడం కలవరపరచే అంశం. రోజుకు 15 మూగజీవాలు విద్యుదాఘాతాలకు బలి అవుతున్నట్లు కేంద్ర విద్యుత్ ప్రాధికారిక సంస్థ (సీఈఏ) లెక్కలు తెలియజేస్తున్నాయి. సహజంగా లేదా గాలి దుమ్ము, భారీ వర్షాలు, తుపాన్లు వంటివి సంభవించినప్పుడు– నేలపై పడిన తీగలను, స్తంభాలను, సపోర్ట్ తీగలను తాకరాదు, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గరకు వెళ్ళకూడదు. విద్యుత్ సమస్యలుంటే నిపుణులైన సిబ్బందికి సమాచారం అందించాలే తప్ప స్థానికులు సొంతంగా మరమ్మతులు చేయకూడదు. విద్యుత్ తీగల కింద ఎటువంటి కట్టడాలు చేపట్టకూడదు. బోర్లు వేయరాదు. ముఖ్యంగా పట్టణాల్లో చేతికందే దూరంలోనే కరెంటు సరఫరా తీగలు ఉండటం ఎక్కువగా ప్రమాదాలకు కారణమవుతోంది. లైన్ల కింద నుంచి ఎత్తయిన వాహనాలు వెళ్ళేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ తీగలకు దగ్గరలో పతంగులను ఎగుర వేయకూడదు. పిల్లలకు విద్యుత్ పరికరాల వాడకంపై అవగాహన పెంచాలి. నిర్లక్ష్యం వల్ల ఎలాంటి ముప్పు సంభవిస్తుందో వివరించాలి. భారత్‌లో విద్యుత్ సంస్థలు ఏటా మే నెల ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు విద్యుత్ భద్రతా వారోత్సవాలను నిర్వహిస్తూ ప్రజల్లో, సిబ్బందిలో విస్తృత అవగాహన కల్పిస్తూ ఎందరినో జాగృతం చేస్తున్నాయి. పరికరాల తయారీదారులు, విద్యుత్ సంస్థల క్షేత్రస్థాయి సిబ్బంది, పరిశ్రమల కార్మికులు, వినియోగదారులు భద్రతా ప్రమాణాలు పాటించినట్లయితే ప్రమాదాలను సులభంగా నివారించవచ్చు. విద్యుత్ పంపిణీ సంస్థలు ఎల్‌టీ, హెచ్‌టీ లైన్‌లను కనిష్ఠంగా 19 అడుగుల ఎత్తులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. వివిధ కట్టడాలు, చెట్ల నుంచి కనీసం నాలుగు అడుగుల దూరంలో ఏర్పాటు చేయాలి. ట్రాన్స్‌ఫార్మర్లను ఆరడుగుల ఎత్తులో నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నెలకొల్పాలి. జనావాసాలు, రోడ్లపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ తప్పనిసరిగా కంచె ఏర్పాటు చేయాలి. వేలాడే తీగలను ఎప్పటికప్పుడు సరిచేయడం, తుప్పు పట్టిన, కాలం చెల్లిన స్తంభాలను మార్చడం ముఖ్యం. విద్యుత్ లైన్లలో మరమ్మతులు వచ్చినప్పుడు క్షేత్రస్థాయి సిబ్బంది అందుబాటులో ఉండేట్లు చూడాలి. విద్యుత్ సిబ్బంది లైన్లపై పని చేసే ముందే ఎర్తింగ్ సరిచూసుకోవాలి. ప్రతి సబ్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు రెండు ట్రాన్ఫార్మర్లను నిశితంగా గమనించాలి, హైవే, జాతీయ రహదారులపై వెలసిన ట్రాన్ఫార్మర్లు చెట్లు, తీగలతో కప్పబడి ఉంటున్నాయి. ఇక మారుమూల ఉన్న ట్రాన్సఫార్మర్లు ఎలా ఉంటాయో ఊహించగలం. ప్రతి ట్రాన్స ఫార్మర్ దగ్గర న్యూట్రల్ సున్నా ఉండాలి కానీ 20 నుండి 60 చూపుతుంటుంది. ఇళ్లల్లో వోల్టేజి 260 ఉంటున్నది, హై వోల్టేజి కారణంగా గృహోపకరణాలు తరచూ మరమ్మత్తులకు గురైతున్నాయి. అధికారులు రైతులకు ఉరితాడు బిగించడంలో ఉన్న శ్రద్ధ మెయింటెనెన్స్ పై చూపడం లేదు. అధికారుల అలసత్వానికి నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. రహదారులు నరకప్రాయంగా తయారయ్యాయి. బస్టాండులు, ప్రభుత్వ కార్యాలయాలు పెచ్చులూడుతున్నాయి. చెరువులు కుంటలు తలపిర్లు ఊటలు గట్లు తెగుతున్నాయి. భవిష్యత్తు అవసరాలకు నీటిని ఒడిసి పట్టుకునే పద్దతి పోయింది. అధికారుల నిర్లక్ష్యంతో చెరువులు గండ్లు పడి మైదానాలను తలపిస్తున్నాయి. ఇరిగేషన్, రోడ్లు భవనాలు, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్, రెవెన్యూ అన్ని శాఖలు సిబ్బంది లేక, సమన్వయము లేక, నిధులు లేక నిస్తేజంగా ఉన్నాయి.

# వాయు కాలుష్యాన్ని పోగొట్టడానికి ఏ దేవుణ్ణి ప్రార్థించాలి

దేశ రాజధానిలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 500 దాటింది. ప్రపంచంలో నివాసయోగ్యం కాని నగరాలు ఏదైనా ఉన్నదా అంటే దీనికి సమాధానం ఢిల్లీ అని చెప్పవచ్చు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఇదే పరిస్థితి. ఢిల్లీ, యుపి, హర్యానా పంజాబ్ రాష్ట్రాలలో పంటలను తగులపెట్టడం వలన అలాగే పరిశ్రమల నుండి వెలువడుతున్న విష వాయువుల వల్ల విపరీతమైన దుస్థితి ఏర్పడింది. ఈ పాపం నాది కాదు అంటే నాది కాదని రాష్ట్రాలు ఒకరి మీద ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. రూపాయి విలువ దిగజారలేదని డాలర్ విలువ పటిష్టమైందని ఆర్థిక మంత్రి సెలవిస్తారు. గుజరాత్ లో మొర్బా నగరంలో హ్యాంగింగ్ బ్రిడ్జి కూలి 141 మంది చనిపోతే నా భాద్యత కాదని స్వయానా ఆ రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ మంత్రి, రైతులు పంట వ్యర్థాలను తగలబెడితే నాకేమి సంబంధమని పంజాబ్ ముఖ్యమంత్రి ఇలా ప్రతి ఒక్కరు బాధ్యతలు విస్మరించి నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. కొత్తగా ముద్రించే కరెన్సీ నోట్లపై లక్ష్మీదేవి ఫొటోతో పాటు వినాయకుడి ఫొటోను ముద్రించాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కరెన్సీ నోట్లపై ఒకవైపు మహాత్ముడి ఫొటో, మరోవైపు లక్ష్మీదేవి, వినాయకుడి ఫొటోలను ముద్రించవచ్చని చెప్పారు. ముస్లిం దేశమైన ఇండోనేషియాలో కరెన్సీ నోట్లపై మన గణేషుడి ఫొటో ఉండగా లేనిది మనం మాత్రం మన కరెన్సీపై ఎందుకు ముద్రించకూడదని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఒక్కొక్కసారి మనం ఎంత కష్టపడ్డా ఫలితం మాత్రం దక్కదని కేజ్రీవాల్ గుర్తుచేశారు. అలాంటి సమయాల్లో మన శక్తియుక్తులకు దైవానుగ్రహం కూడా తోడైతే ఫలితం దక్కుతుందని ఆయన వివరించారు. మరి ఎయిర్ క్వాలిటీ మెరుగుపడడానికి ఏ దేవుణ్ణి కొలవాలో ఎవరిని ఫొటో పెట్టి పూజించాలో సెలవిస్తే మంచిది. ఢిల్లీలో ప్రమాద ఘంటికలు మోగిస్తోన్న వాయుకాలుష్యం శుక్రవారం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 456, అలాగే రెస్పిరబుల్ పార్టికులెట్ మ్యాటర్ 525, నైట్రోజన్



డయాక్సయిడ్ 36, సల్ఫర్ డయాక్సయిడ్ 15, ఓజోన్ 75, కార్బన్ మోనాక్సయిడ్ 24 గా ఉంది. మరికొద్ది రోజులు సైతం ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. గాలి నాణ్యత క్షీణిస్తున్న నేపథ్యంలో ప్రజలు ముఖ్యంగా వయోజనులు, పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. శ్వాసకోశ సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఢిల్లీ సహా పరిసర ప్రాంత ప్రజలు గడపదాటి బయటకు రావాలంటే మాస్కు ధరించక తప్పని పరిస్థితి నెలకొంది. ఇందుక్కారణం కరోనా కొత్త వేవ్ కాదు. కోరలు చాచిన వాయు కాలుష్యం ఈ దుస్థితిని తీసుకొచ్చింది. చలికాలం వచ్చిందంటే చాలు ఢిల్లీలో పీల్చే గాలి విషంగా మారుతుంది. రుతుపవనాల తిరోగమనం అనంతరం ఉత్తరాదిన ఏర్పడే ప్రత్యేక వాతావరణ పరిస్థితులు ఒక కారణమైతే మానవ తప్పిదాలు ఈ వాయుకాలుష్యం స్థాయులను మరింత పెంచి పీల్చేగాలిని విషతుల్యం చేస్తున్నాయి. ఢిల్లీ నగరంలోని వాహన ఉద్గారాలకు తోడు పొరుగు రాష్ట్రాలు పంజాబ్, హర్యానాలో రైతులు పంట వ్యర్థాలను కాల్చడం వల్ల ఏర్పడే పొగ శీతాకాలంలో సహజసిద్ధంగా ఏర్పడే పొగమంచులో కలిసిపోయి ఊపిరి పీల్చుకోలేని ఉక్కిరిబిక్కిరి పరిస్థితిని సృష్టిస్తున్నాయి. భవన నిర్మాణ పనుల కారణంగా ఏర్పడే దుమ్ము, ధూళి అన్నీ కలగలిపి గాలి నాణ్యతను దారుణంగా దెబ్బతీస్తున్నాయి. పొల్యూషన్ మానిటరింగ్ మెకానిజం లేక, ప్రజలకు కాలుష్యం దుష్ప్రభావాలు తెలియక తీవ్ర సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. పర్యావరణ కాలుష్యం ప్రపంచ వ్యాప్తంగా సమస్యగా మారింది. ప్రభుత్వాలు అవలంబిస్తున్న పారిశ్రామిక మరియు సాంకేతిక విధానాలు ప్రకృతి విధ్వంసానికి కారణాలు అవుతున్నాయి. ఆక్సిజన్, నైట్రోజన్, కార్బన్ డయాక్సైడ్, ఆర్గాన్ మరియు నీటి ఆవిరి సమతుల్యంగా ఉంటేనే వన్యప్రాణి మరియు వ్యవసాయానికి, మానవుని అభివృద్ధికి తోడ్పడుతుంది. వాయువులు, కణాలు మరియు జీవ అణువులతో సహా హానికరమైన లేదా అధిక పరిమాణంలో ఉన్న పదార్థాలను భూమి యొక్క వాతావరణంలోకి ప్రవేశపెట్టినప్పుడు వాయు కాలుష్యం సంభవిస్తుంది. ఇది మానవులకు వ్యాధులు, అలెర్జీలు మరియు మరణానికి కారణం కావచ్చుబీ ఇది జంతువులు మరియు ఆహార పంటలు వంటి ఇతర జీవులకు కూడా హాని కలిగించవచ్చు మరియు సహజమైన లేదా నిర్మించిన వాతావరణాన్ని దెబ్బతీస్తుంది. మానవ కార్యకలాపాలు మరియు సహజ ప్రక్రియలు రెండూ వాయు కాలుష్యాన్ని సృష్టించగలవు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, వాయు కాలుష్యం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఏటా 8 మిలియన్ల మంది మరణాలకు కారణమైంది. పరిశ్రమలు, రవాణా మొదలైన ప్రజల కార్యకలాపాల ద్వారా తయారైన విష పదార్థాలు సమాజాన్ని చుట్టే గాలిని కలుషితం చేస్తాయి. ప్రధాన కాలుష్య కారకాలు దహన, చెత్తను తగులబెట్టినప్పుడు, రసాయన ప్రతిచర్యల వల్ల దుమ్ము మరియు మసి. ఆటోమొబైల్ పెట్రోలియం వాహనాల ద్వారా ఎగ్జాస్ట్ గ్యాస్ వంటి సల్ఫరస్ వాయువులో ఉండే నత్రజని ఆక్సైడ్లు . కాలుష్యం ప్రజల ఆరోగ్యాన్ని , ఆస్తిని , జంతువులు మరియు మొక్కలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది, సహజ పరిస్థితులు, క్షీణత మరియు శ్వాసకోశ వ్యాధులు వంటి శ్వాసకోశ వ్యాధులు, శ్వాసనాళ ఆస్తమా (ఉబ్బసం) వంటి వివిధ వ్యాధుల ప్రేరణ. వాయు కాలుష్యం తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలకు కారణమయ్యే %ాపీ 2.5 ,ాపీ% 0.5 వంటి చక్కటి రేణువుల హానికరమైన పదార్థాలను కలిగి ఉంది. వేగవంతమైన పారిశ్రామికీకరణకు అనుగుణమైన బొగ్గు, ఆటోమొబైల్ ఎగ్జాస్ట్ గ్యాస్‌లో కంబషన్ పెరుగుదల, పెద్ద నగరాల్లో ఇంధనం వినియోగం వేగంగా పెరగడం వంటి పెట్రోకెమికల్ ఇంధన ఇంధనాల యొక్క అధిక వినియోగం కాలుష్యానికి కారణమని చెప్పబడింది. పర్యావరణ సాంకేతికతలు మరియు పర్యావరణం సరిగా లేకపోవడం. పరిశ్రమల ద్వారా భయంకరమైన పొగలు, వ్యర్థాలు, వాసనలు వస్తున్నా పట్టించుకోని కాలుష్య నియంత్రణ అధికారులుతో నివాసితులకు అసౌకర్యానికి అనారోగ్యానికి గురి అవుతున్నారు. వాయు కాలుష్యంతో సహా పర్యావరణ కాలుష్య నియంత్రణకు ఎంతో అవసరం. ఏసీ లు, రిఫ్రిజిరేటర్లు విపరీతంగా వాడడం వలన క్లోరోఫ్లోరో కార్బన్లు, ద్రావకాలు మరియు రిఫ్రిజిరేటర్లకు ఉపయోగించే వాయువుల ద్వారా ఓజోన్ పొరను నాశనం చేసి వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ వాయువు సాంద్రత పెరగడం వల్ల గ్రీన్హౌస్ ప్రభావం వాతావరణంలో పర్యావరణ విధ్వంసం సమస్యగా దృష్టిని ఆకర్షిస్తున్నాయి. కరోనా పారద్రోలడానికి యజ్ఞాలు యాగాలు,లైట్లు ఆర్పి మొబత్తి వెలిగించి, చప్పట్లు కొట్టి వైరస్ ని నియంత్రించవచ్చు, కాషాయాలు త్రాగి స్వస్థత చేకూర్చుమని ప్రజలకు సలహాలిస్తున్న దేశంలో. ఆర్థిక పరిస్థితి బాగుపడాలంటే లక్ష్మీదేవి ఫోటో పెడితే ఆర్థిక రంగం పరిగెడుతుంది అన్న మేధావులున్న దేశంలో కాలుష్య సమస్యకు పరిష్కారం దొరుక్కపోదు.

**డాక్టర్ ముచ్చుకోట సురేష్ బాబు, అధ్యక్షులు, ప్రజా సైన్స్ వేదిక.**

## అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమావేశం





నందిగామ నవంబర్ 6 ప్రజాపాలనప్రతినిధి:అంగ న్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమా వేశం9 వ ప్రాజెక్టు మహాసభ ఓసి క్లబ్లో ఘనంగా ని ర్వహించారుఈ మహాసభను ఉద్దేశించి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ సుప్రజా మాట్లాడుతూఅంగ న్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలనిపెన్షన్ తో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాల ని గ్రేట్ టు సూపర్వైజర్ పోస్టు పర్మినెంట్ చేయాలని అంగనవాపెండింగ్ లో ఉన్న బకాయిలు వెంటనే వి డుదల చేయాలని అంగన్వాడి వర్కర్ హెల్పర్స్ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనిఅంగన్వాడీలను పని భారం తగ్గించాలని కోరారు.అనంతరం ప్రాజెక్టు నూతన కమిటీ ఏర్పాటు చేశారుఅంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కి నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీకి ప్రాజెక్టు గౌరవాధ్యక్షులుగా కటారపు గోపాల ప్రాజెక్టు కమిటీకి నూతన కార్యదర్శిగా కోల్లి సరళ కె సువర్చల లాగా అధ్యక్షులుగా కోశాధికారిగా సునీతకమిటీ సభ్యులుగా దర్గా లక్ష్మి వెంకట్రావమ్మ లక్ష్మి నాగమణి వనిత పిచ్చమ్మ ఎన్నికయ్యారుఈ మహాసభకు కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి చనుమోలు సైదులువి.రవిశేఖర్ ఎస్ఎఫ్ఐ డివి జన్ కార్యదర్శి జి గోపి నాయక్ నాయకులు జక్కులూ రి రవి పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం



బాపట్ల జిల్లా ప్రజాపాలన నవంబర్.6. డాక్టర్ అల్లా బక్షి ఆధ్వర్యంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ జమే దారి పేట పేట ఆదివారం ఈద్గా ఆవరణలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది. ఈ వైద్య శిబిరాన్ని డిఎస్పి ఏ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్ళలేని వారికోసం ఇటువంటి ఉచిత శిబిరాలు ఏర్పాటు చేయటం చాలా అభినందనీయమని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో వైద్యం చాలా ఖరీదైనదిగా మారిపోయినదని, దాతలు ఇటువంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ శిబిరంలో సుమారు 1500 మంది ప్రజ లు వైద్య సేవలు ఉచిత మందులు వినియోగించుకున్నారు. పాల్గొన్న డాక్టర్స్ డాక్టర్ షేక్ అల్లా బక్షి జనరల్ గైనిక్ వైద్య నిపుణులు , డాక్టర్ కె. వెంకట నరేంద్ర నరముల వైద్య నిపుణులు, డాక్టర్ వై నరేష్ రెడ్డి కీళు ఎముకల వైద్య నిపుణులు, వై సాంబశివరావు లేప్రోస్కోప్ సర్జన్, ఎస్ నాగేంద్ర షుగరు, బిపి, ఆస్మా, గుండె జబ్బులు నిపుణులు, కె వెంకట మధు బిపి షుగర్ గుండె జబ్బు నిపుణులు, డాక్టర్ రసూల్ చిన్నపిల్లల వైద్యనిపుణులు, డాక్టర్ కోటేశ్వరరావు చెవి, ముక్కు గొంతు నిపుణులు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ ఎస్సై ఎండి రఫీ, కాలేషా, మస్తాన్, మహమ్మద్ భాష, బాజీ, జిలాని తదితరులు పాల్గొన్నారు .

## ఎన్ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కాలేజీ నూతన వరవడి




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 6 :నడింపల్లి సత్యనారాయణ రాజు ఇంజనీరింగ్ కళాశాల సౌంత్యము నందు విద్యార్థులకు నూతన విద్యార్థులకు స్థానికంగా కళాశాలలో ఘనంగా ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ ఐటీ ఎమ్ ఎన్ సి విప్రో హెడ్ గ్లోబల్ పెసర్స్ ఎంగేజ్మెంట్ పి.బి .కొట్టూర్, ప్రొఫెసర్ ఆఫ్ ఏ యూ ఎన్ ఫార్మర్ బిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె. రాంజీ, పాల్గొన్నారు ,సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎన్ఎస్ఆర్ఐటి కళాశాల నందు నూతన విద్యా విధానాన్ని విద్యార్థులకు లభ్యమయ్యే విధంగా ఇంటర్ షిప్ ప్రత్యేకమైన నైపుణ్యత కోర్సులు ద్వితీయ సంవత్సరం నుండి ఫ్రీ ప్లేస్మెంట్ అవకాశాలు విద్యార్థులకు మరింత విజ్ఞానం కాలేజీ అటానమస్ విధానంలో బహుముఖ కోర్సులతోపాటు విద్యను ప్రవేశపెట్టాలని, 2075 సంవత్సరం కల్లా భారతదేశం నెంబర్ వన్ ఆర్థికవృద్ధి చెందుతుందని అందులో అందరూ భాగస్వాములు అవ్వాలని ఇండస్ట్రీ 4.0 అటానమేషన్ శిక్షణ రాబోయే అతిపెద్ద విప్లవని తెలిపారు అనంతరం అకాడమిక్ సంవత్సరంలో అత్యుత్తమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థి విద్యార్థులకు చైర్మన్ మీదగా మెరిట్ స్కాలర్షిప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నడింపల్లి .సత్యనారాయణ రాజు, కళాశాల డైరెక్టర్ మురుగదాస్, సెక్రటరీ ప్రసాద్ రాజు, ట్రెజరర్ కనకరాజు, డీన్ శర్మ, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోలీసుల అత్యుత్సాహం అంతమంచిది కాదు.. భవిష్యత్తు రోజులలో చాలా ఇబ్బంది పడతారు: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





నందిగామ నవంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణం నందు ఆదివారం నాడు ఉదయం నారా చంద్రబా బునాయుడుపై దాడి చేసి ఆయన ముఖ్య భద్రత అ ధికారి కట్టమంచి మధుసూదనరావు రక్తగాయముల కు కారణమైన నిందితులను గుర్తించి తక్షణమే అరెస్ట్ చేయాలని తెదేపా నేతలతో కలిసి స్టేషన్ హౌస్ ఆఫీ సర్ కార్యాలయం నందు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమొన్న ఏదైతే దుర దృష్టం స్తకర సంఘటన జరిగిందో నందిగామలో బా దుడే బాదుడు ప్రోగ్రాంలో మాజీముఖ్యమంత్రి వర్యు లు మీద దాడి జరగటం ఇది నిజంగా శోచనీయం నిన్న మేము కంప్లైంట్ ఇవ్వడం జరిగింది అదేవిధం గా ఎవరికైతే దెబ్బ తగిలిందో మధుసూదన్ రావు కూడా కంప్లైంట్ ఇవ్వటం జరిగిందిదాదాపు సంఘ టన జరిగి 48 గంటలు మేము కంప్లైంట్ ఇచ్చి 24 గంటలు గడుస్తున్న పోలీసుల నిరంకృత వైఖరి మా త్రం పూర్తిగా ఖండిస్తున్నాముఒక చిన్న పోస్ట్ పెడితే వ్యాన్ వేసుకొని పరిగెత్తుకొచ్చే సిఐడి అధికారులు ఈరోజు జెడ్ ప్లస్ కేటగిరి వ్యక్తి మీద ముఖ్యమంత్రి వ ర్యులు మీద దాడి చేస్తే కనీస స్పందన లేదన్నారు.చీమకుట్టినట్లు కూడా వ్యవహరించట్లేదు ఇంత దారు ణంగా ఉంది ఈ పోలీస్ వ్యవస్థ ఈరోజు మనం చూ స్తున్నాం కేవలం 324 సెక్షన్ పెట్టారు చాలా చిన్న సం ఘటనగా తీసుకున్నారు దీనిని అంటే ఏ విధంగా పోలీస్ డిపార్ట్మెంట్ నడుస్తుందో మనం చూస్తున్నాం పైనుంచి తాడేపల్లి ప్యాలెస్ నుంచి ఏ విధమైన ఆదే శాలు వచ్చాయో ఎంత చీప్ గా చూస్తున్నారో ఈ సం ఘటన మనం చూస్తున్నాం దీనిని పూర్తిగా ఖం డిస్తున్నామన్నారుతప్పకుండా దీనిని సీరియస్ గా తీసు కోవాలి లేకపోతే మాత్రం తెలుగుదేశ పార్టీ క్యా డర్ చాలా సీరియస్ గాతీసుకుంటామని ఆమె హె చ్చరిం చారు.

## సొంత ఖర్చులతో పేదలకు బోరింగ్ పంపు వేయించిన టీడీపీ నాయకుడు పుచ్చకాయల బసవేశ్వర రావు: హర్షం వ్యక్తం చేసిన డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి. )నరసరావుపేట పట్టణ శివారు ప్రాంతమైన కేసానుపల్లి గ్రామ పరిధిలోని బీసీ కాలనీలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పర్యటించారు.ఆ కాలనీలో టీడీపీ నాయకులు యంపరాల కోటేశ్వరరావు గారి ఆశీస్సులతో పుచ్చకాయల బసవేశ్వర రావు ఏర్పాటు చేసిన బోరింగ్ పంపును నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



ప్రారంభించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.గత కొద్ది సంవత్సరాలుగా తమ కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని,సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించలేదని,వారి చుట్టూ కాళ్ళరిగేలా తిరిగిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని డా.చదలవాడ అరవింద బాబు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి తమ కాలనీలో బోరింగ్ పంపు వేసి నీటి సమస్యను పరిష్కరించారని అన్నారు.తాము బసవేశ్వరావుకి రుణపడి ఉంటామని పేర్కొన్నారు.ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పుచ్చకాయల బసవేశ్వర రావు,ముచ్చు వీరయ్య,లింగాల లక్ష్మీనారాయణ,పెంట్యాల చెన్నయ్య,యదల కాసి, చింతల శ్రీనివాస్రావు,దుగ్గి బాబురావు,కట్టే నాగేశ్వరరావు, కడియం కోటి సుబ్బారావు,చితిరాల బాలు,సుభాని పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అఖండ ఫౌండేషన్ చిరు సహాయం



బాపట్ల జిల్లా ప్రజాపాలన నవంబర్. 6.:బాపట్ల నియోజకవర్గంలో నరసాయపాలెం గ్రామం లో నివసిస్తున్న దాసి సుబ్బారావు భార్య దాసి ఏసమ్మ 1997 వీరికి వివాహం జరగగా ఒక సంవత్సరం తర్వాత (రుమ్మటాయిడైట్ అర్థ రైటిస్) ఆమె శరీరం మొత్తం ఇన్ఫెక్షన్ చేరి ఆమె 24 సంవత్సరాల నుంచి ఆమె మంచం లోనే ఉండటం జరిగింది. సుబ్బారావు తన భార్యకు సేవలు చేస్తూనే ఉండటం వల్ల వారు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు అని అఖండ ఫౌండేషన్ సెటిలర్ కళ్ళం హరినాద్ రెడ్డి, తెలియపరచగా వెంటనే అకండా ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు గట్టుపల్లి మోహన్ గౌడ్, అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్, స్పందించి వారికి అకండా ఫౌండేషన్ తరపున ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకొని ఆదివారం నాడు నరసాయపాలెం వారి నివాసం నందు దాసి ఏసమ్మ కు అఖండ ఫౌండేషన్ తరపున 5000 రూపాయలు చిరు సాయాన్ని అందించడం జరిగింది.అఖండ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు మోహన్ గౌడ్ మాట్లాడుతూ: దాసి సుబ్బారావు భార్య దాసి ఏసన్న పెళ్లయిన సంవత్సరం నుంచి మంచం లోనే ఆమెకు సేవలు చేయటం చాలా గొప్ప విషయమని ఆ రోజు నుంచి ఈరోజు వరకు ఆయన సేవ చేస్తున్నారు. వారి ఆర్థిక ఇబ్బందులను దాతలు పెద్దలు మంచి హృదయం ఉన్నవారు వారిని ఆదుకోవాలని ఆయన అన్నారు.అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ: అఖండ ఫౌండేషన్ ప్రేమే మార్గం సేవే లక్ష్యంగా ముందుకు వెళ్తామని బాపట్ల జిల్లాలో ఉన్నటువంటి పేద వారికి అఖండ ఫౌండేషన్ అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తామని. పేద ప్రజలకు అలాగే చిన్న పిల్లలకు వృద్ధులకు మా దృష్టికి వచ్చినటువంటి వారికి మా సంస్థ నుంచి అన్నివేళలా ఆదుకుంటామని ఆయన అన్నారు.అఖండ ఫౌండేషన్ సెటిలర్ కళ్ళం హరినాద్ రెడ్డి మాట్లాడుతూ: ప్రతి పేదవాడి మొహంలో చిరునవ్వే లక్ష్యంగా అఖండ ఫౌండేషన్ పనిచేస్తుందని. త్వరలో బాపట్ల జిల్లాలోని అన్ని ప్రాంతాలకు అఖండ ఫౌండేషన్ సేవలను విస్తృతం చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి శివ, కార్యదర్శులుగా సుబ్బారావు, బాలకృష్ణ, రాము, రాయుడు, కానోజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ రిసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2022 ఫలితాలు విడుదల..

అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి పీహెచ్డీ, ఎంఫిల్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీ రిసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఆర్సెట్)-2022 ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి. ఈ పరీక్షకు హాజరైన విద్యార్థులు అధికారిక వెబ్సైట్ లో రిజిస్ట్రేషన్ నంబర్ లేదా హాల్ టికెట్ నంబర్ లేదా మొబైల్ నంబర్ నమోదు చేసి ఫలితాలు చెక్ చేసుకోవచ్చని ఆంధ్ర యూనివర్సిటీ ఈ సందర్భంగా సూచించింది. కాగా 62 సబ్జెక్టుల్లో అక్టోబర్ 17 నుంచి 19 వరకు ఆంధ్ర యూనివర్సిటీ ఏపీ ఆర్సెట్-2022 నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ప్రవేశ పరీక్షలో సాధించిన ర్యాంకు ఆధారంగా దాదాపు 16 యూనివర్సిటీల్లో పీహెచ్డీ, ఎంఫిల్ పార్ట్ టైం/ఫుల్ టైం సీట్ల భర్తీకి ప్రవేశాలు కల్పించనున్నారు.

## అక్రమ కేసులతో టీడీపీని అడ్డుకోలేరు: నరసరావుపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 6 (ప్రజా పాలన ప్రతినిధి.): రాష్ట్రంలో అన్యాయాన్ని ఎదిరించినా, ప్రశ్నించినా ఆ తప్పులను నరిచేసుకోలేక అక్రమ కేసులతో బనాయించి టీడీపీని అడ్డుకోవాలనుకోవడం అవివేకమని నరసరావుపేట టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు పేర్కొన్నారు.ఆదివారం నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ పలనాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతులూరి కుమార్, కుర్రి శివారెడ్డి, మరికొందరి ఎస్సీ నాయకులపై మాచర్ల పోలీసులు అక్రమ కేసులు నమోదు చేశారు. రాష్ట్రంలో టీడీపీ నాయకులనే లక్ష్యం చేసి అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయాలని ప్రయత్నించడం అప్రజాస్వామ్యమన్నారు. టీడీపీ నాయకులను జైళ్లకు పంపినంతమాత్రాన వారి విలువలకు ఎలాంటి ఢోకా లేదన్నారు.ఈ సమావేశంలో పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చితిరాల బాలు,నరసరావుపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గిద్దల వెంకటేశ్వర్లు, నరసరావుపేట పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండెపోగు సునీల్ రాజ్,నరసరావుపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గరనేపూడి నాయుడు,నరసరావుపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లవరపు శ్యామ్,కొత్త ఏసోబు పాల్గొన్నారు.

## మండల అభివృద్దే ఎజెండా... ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల పరిషత్ ఎన్నికలలో విజయం సాధించినప్పటి నుండి నేటి వరకు మండల అభివృద్దే ప్రధాన ఎ జెండాగా ముందుకు వెళ్తున్నారు మండల పరిషత్ అధ్యక్షులు సుంకర శ్రీవల్లి వీరబాబు.. దీనిలో భాగంగానే గోకవరం రాజా పబ్లిక్ స్కూల్ వెనుక వీధిలో చాలా కాలంగా డ్రైనేజీ సమస్య ఎదురుకుంటున్నారు అక్కడి ప్రజలు తెలుసుకొని ఎంపీపీ ఈ సమస్యను వెంటనే జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు కు ఈ తెలియజేశారు ఎమ్మెల్యే ఆదేశాను మేరకు ఆదివారం నాడు డ్రైనేజీ నిర్మాణానికి గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికులు ఎంపీపీకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్, గోకవరం మాజీ ఎంపీటీసీ సభ్యులు. సర్పంచి శ్రావణ బుజ్జి పంచాయతీ వార్డు సభ్యులు చిటికెల పాండు, పల్లేల బాబి, శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## సనాతన జీవన్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం: సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ



వేటపాలెం, నవంబర్ 06, ప్రజాపాలన : ప్రస్తుత సమాజంలో, నిస్వార్థంగా సామాజిక సేవలు అందజేస్తున్న సనాతన జీవన్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని, సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారా యణ అన్నారు. సనాతన జీవన్ ట్రస్ట్ ను, సీబీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ట్రస్టు లో ఉన్న, అన్ని సౌకర్యాలను తిరిగి పరిశీలించి, సంతృప్తి ని వ్యక్తం చేశారు.ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ నాడీ వైద్యులు డాక్టర్ శశిధర్ ను, ట్రస్ట్ సభ్యులను, సహ కారం అందిస్తున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నానన్నారు. నాడీ వైద్యం ద్వారా డాక్టర్ శశిధర్ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో సనాతన జీవన్ ట్రస్ట్ వైద్యులు డాక్టర్ శశిధర్, గోవర్ధన్, కిరణ్, చందు, షేక్ హుమాయన్ కబీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆనాడు బండ్ల బాపయ్య.., నేడు ముఖ్యమంత్రి జగన్..

**విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి ప్రశంసనీయం.**

**వైయస్సార్సీపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత**

**వైసీపీ ప్రభుత్వ హయాంలోనే విద్యారంగంలో మెరుగైన అభివృద్ధి**

**విద్యను అందించే అంశంలో, బండ్ల బాపయ్య విద్యాసంస్థల పాత్ర చిరస్మరణీయం**





చీరాల, నవంబర్ 06, ప్రజాపాలన : ఆనాడు బండ్ల బాపయ్య శెట్టి ఏ విధంగా అయితే విద్యాభివృద్ధికి కృషి చేశారో, అదే విధంగా నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని, వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ, బండ్ల బాపయ్య విద్యాసంస్థల శతాబ్ది ఉత్సవాల కమిటీ ల, సంయుక్త నిర్వహణలో కనుల పండువగా జరుగుతున్న శతాబ్ది ఉత్సవ వేడుకలకు, ఎమ్మెల్సీ పోతుల సునీత ముఖ్య విశిష్టఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పోతులసునీత మాట్లాడుతూ, వేటపాలెం పరిసర ప్రాంతాలలో బండ్ల పాపయ్య శెట్టి బండ్ల బాపయ్య విద్యాసంస్థలు స్థాపించి, కొన్ని వేల మందికి విద్యా దానం చేసి, దేవునితో సమానంగా అందరూ గుండెల్లో కొలువయ్యారన్నారు. అటువంటి మహోన్నత వ్యక్తిత్వమే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి కూడా ఉందని, విద్యారంగంలో ఎన్నో మార్పులను తీసుకురావడంతో పాటు, కార్పొరేట్ స్థాయి విద్యా సంస్థలకు దీటుగా, ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దడం ప్రశంసనీయమన్నారు. విద్యారంగంలో మెరుగైన అభివృద్ధి, వైసీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్నది వాస్తవమని పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ, రాజకీయ పార్టీలకతీతంగా, వర్గాలకతీతంగా, అమ్మ ఒడి, ఫీజు రియంబర్స్మెంట్, విద్యాదీవెన వంటి పలు సంక్షేమ పథకాలను అందజేస్తూ, ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు ఆరాధ్యుడయ్యారన్నారు. పండ్ల బాపయ్య విద్యాసంస్థల శతాబ్ది ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారని, బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ ప్రతినిధులను, శతాబ్ది ఉత్సవాల కమిటీ ప్రతినిధుల ను, ప్రత్యేకంగా అభినందించారు. తొలుత కమిటీల ప్రతినిధులు ఎమ్మెల్సీ పోతుల సునీతను ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. సామాజిక సేవా తత్వంతో, వేటపాలెం, పరిసర ప్రాంత ప్రజలకు విద్యను అందించే అంశంలో, బండ్ల బాపయ్య విద్యాసంస్థల పాత్ర చిరస్మరణీయమని, చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడి ఉంటుందని ఎమ్మెల్సీ పోతుల సునీత స్పష్టం చేశారు. పలువురు ప్రముఖులు, వక్తలు బండ్ల బాపయ్య శెట్టి ఔన్నత్యాన్ని, బండ్ల బాపయ్య విద్యాసంస్థల మహోన్నత్యాన్ని, వివరించారు. విద్యా సంస్థ లో పనిచేసిన విశ్రాంత ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందిని, విరాళాలు అందజేసి సహకారం అందజేస్తున్న దాతలను, కమిటీల ప్రతినిధులు, అత్యంత ఘనంగా సత్కరించి, తమ కృతజ్ఞతలు తెలియజేశారు. బట్టా మోహనరావు, కొసనం సుధాకర్ రావు ల నిర్వహణలో, బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ ఉపాధ్యక్షులు కోడూరు ఏకాంబరేశ్వర బాబు సబాధ్యక్షతన, జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ అధ్యక్షులు లెఫ్టినెంట్ కల్నల్ బండ్ల అంకయ్య, ఉపాధ్యక్షులు కోడూరు ఏకాంబరేశ్వర బాబు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బండ్ల శరత్ బాబు,సహాయ కార్యదర్శి నాగమాంబ, కమిటీ విద్యా సంస్థల కమిటీ సభ్యులు, శతాబ్ది ఉత్సవాల కమిటీ చైర్మన్ గొల్లపూడి సీతారామ్, కో చైర్మన్ డాక్టర్ సత్రం మల్లేశ్వర రావు, కార్యదర్శి ప్రత్తి వెంకట సుబ్బారావు, కోశాధికారి సజ్జా గురుమూర్తి, ప్రిన్సిపాల్ హెడ్మాస్టర్, విద్యా సంస్థల సిబ్బంది మరియు పూర్వ విద్యార్థుల సమిష్టి కృషితో, చరిత్రలో నిలిచి పోయేలా అత్యంత ఘనంగా, వైభవంగా శతాబ్ది ఉత్సవాలు జరిగాయి.

## అంకితభావంతో కష్టపడే వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుంది

**వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష్య, కార్యదర్శులు అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణ**

**రోటరీ అసిస్టెంట్ గవర్నర్ గా నియమితులు కానున్న సురేష్ కు ఘన సన్మానం**



చీరాల, నవంబర్ 06, ప్రజాపాలన : సేవాగుణం కలిగి, అంకితభావంతో సామాజిక సేవలు చేసేవారికి, రోటరీ క్లబ్లో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని, దానికి ఉదాహరణయే, రోటరీ అధ్యక్షునిగా విశేష సేవలు అందించిన సురేష్ కు, అసిస్టెంట్ గవర్నర్ హెూదా దక్కటం అని, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష్య,కార్యదర్శులు అమరావీరాంజనేయులు పోలుదాసు రామకృష్ణ లు అన్నారు.ఎన్.ఆర్.అండ్ పి.యం.హైస్కూల్ గ్రౌండ్వాకర్స్అసోసియేషన్ ఆధ్వర్యంలో, రోటరీ క్లబ్లో పలు సేవాకార్యక్రమాలు చేసినందుకు, మాజీ రోటరీప్రెసిడెంట్ దోగుపర్తి వెంకట సురేష్ ని 2023-24 సంవత్సరానికి, హైకమాండ్ వారు, రోటరీ అసిస్టెంట్గవర్నర్ గా, దోగుపర్తి వెంకటసురేష్ని,నియమించబడిన శుభ సందర్భంగా, శాలువా కప్పి సురేష్ని ఘనంగా సన్మానించి,అభినందించారు. కార్యక్రమంలో అమరావీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణ, డి.వి.సురేష్, సి.హెచ్. బాలవెంకటేశ్వరరావు,యం.యస్, దేగల తిరుపతిరావు, చింతా రమేష్, శంకరరెడ్డి, వంగర పూర్ణచంద్రరావు, లాల్, దరియా,ఉమామహేశ్వరరావు, భాస్కర్, వాకర్స్ పాల్గొన్నారు.

## దాళ్వా పంటకు నీరు ఇవ్వకపోతే రైతులతో త్వరలో కలెక్టరేట్ ముట్టడిస్తాం

**చౌడుగా ఉన్న భూములకు దాళ్వా పంట తప్పనిసరి.**



మచిలీపట్నం టౌన్ : నవంబర్ 06 ప్రజాపాలన :తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గోపు సత్యనారాయణ ఆదివారం మచిలీపట్నం పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ, దాళ్వా పంటకు కాలువల ద్వారా నీరు ఇవ్వకపోతే త్వరలోనే రైతులతో కలిసి కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని గోపు సత్యనారాయణ హెచ్చరించారు.రైతు సార్వ పంటకు పెట్టిన పెట్టుబడి పంటకే సరిపోతుంది. సార్వా పంట ద్వారా రైతులకు మిగిలేది ఏమీ లేదు, దాళ్వా పంట రైతు పెట్టుబడి కంటే పంట ద్వారా వచ్చిన ఆదాయం రైతుకు మిగులుతుంది అన్నారు.గత సంవత్సరంలో కూడా దాళ్వా పంట లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు అన్నారు. ఈసారి కూడా దాళ్వా సాగు లేకపోతే రైతులు ఆర్థిక ఇబ్బందులు పడతారని ఇప్పటికైనా పాలకులు గ్రహించి దాళ్వా పంటకు నీరు విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు.రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కృష్ణా డెల్టా ఎడారి కాకూడదు అనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టిసీమ ప్రాజెక్టు ఏర్పాటు చేసి, కృష్ణా డెల్టాకు రెండు పంటలకు గత టిడిపి ప్రభుత్వంలో వ్యవసాయానికి నీరు అందించాము అన్నారు. పట్టిసీమను ఎగతాళి చేసిన నేటి వైసిపి పాలకులు ఈరోజు అదే పట్టిసీమ ద్వారా రైతులకు నీరు అందిస్తున్నారు అన్నారు.వర్షాలు పుష్కలంగా పడి ప్రాజెక్టులన్ని నిండుకుండలా నీటితో నిల్వ ఉంటే,దాళ్వా పంటకు నీరు ఇవ్వలేము అని మంత్రి జోగి రమేష్, అధికారులు మాట్లాడుతున్నారు అంటే రైతుల పట్ల ఈ వైసీపీ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అని అర్థం చేసుకోవాలి అన్నారు. రైతు వ్యతిరేక ప్రభుత్వం వైసీపీ అని, పండించిన పంటలకు రైతులకు గిట్టుబాటు ధరలు కూడా కల్పించడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది అని మండిపడ్డారు. దాళ్వా పంటకు కాలువల ద్వారా నీరు ఇవ్వకపోతే త్వరలోనే కలెక్టరేట్ ముట్టడిస్తాము అని హెచ్చరించారు. మంత్రి జోగి రమేష్ ఇప్పటికైనా రైతుల బాధలు గ్రహించి దాళ్వా పంటకు నీరు విడుదల చేయించాలని లేనిపక్షంలో మంత్రి జోగి రమేష్ రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు అని గోపు సత్యనారాయణ హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి, బత్తిన దాసు, తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ ప్రచార కార్యదర్శి, పివి ఫణి కుమార్, రైతు నాయకులు, పామర్తి లక్ష్మణరావు, వేముల శివాజీ, ఈమని రామాంజనేయులు, జొన్నల లావయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పరిపాలన దేశానికే ఆదర్శం: వైయస్సార్సీపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు





చీరాల, నవంబర్ 06, ప్రజాపాలన : ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వా నంగా ఉన్నా, సంక్షేమ పథకా లను, రాజకీయ పార్టీలకతీతంగా, నిష్పక్షపాతంగా, అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడంలో, వైసిపి అధినేత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రజా రంజక పాలన దేశానికే ఆదర్శమని, వైఎస్ఆర్సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ ఖనంనం వెంకటేష్ బాబు స్పష్టం చేశారు. జననేత వై.యస్. జగన్ మోహన్ రెడ్డి, ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభించి, 5 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా,చీరాల గడియార స్థంభం సెంట ర్లోని, డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి, చీరాల నియోజకవర్గ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీఇన్ ఛార్జ్ కరణం వెంకటేష్, పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, అందరికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్, డాక్టర్ వరికూటి అమృతపాణి తదితరులు మాట్లాడుతూ, పార్టీలకతీతంగా, అన్ని వర్గాల ప్రజలు, ఆనందంగా ఉండేలా పరిపాలన చేయటం, ముఖ్యమంత్రి జగన్కే సాధ్యం పడుతుందని నిరూపించారని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలే, రాబోయే 2024 ఎన్నికలలో,175 కి 175 నియోజకవర్గాలలో, అత్యధిక మెజార్టీతో గెలిపించేలా, చేస్తాయన్న ఆత్మవిశ్వా సాన్ని వారు వెలిబుచ్చారు. కార్యక్రమంలో చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణి, ఏపీ అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లి వైష్ణవి, పి ఏ సి ఎస్ అధ్యక్షుడు బోయిన కేశవులు, చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, వేటపాలెం ఆర్.బి.కె చైర్మన్ పల్లప్రోలు శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు బిట్రా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ జంగిలి వెంకట రామారావు,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్, గోలి గంగాధర్, బుర్ల మురళీ కృష్ణ, తదితర చీరాల, వేటపాలెం మండలాల వైఎస్ఆర్సిపి నాయకులు, చీరాల మున్సిపల్ కౌన్సిలర్లు, కో- ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవే ఏలూరి ట్రస్టు లక్ష్యం: బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఆదినారాయణ

**ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన**



పర్చూరు, నవంబర్ 06, ప్రజాపాలన : ప్రజా సేవే లక్ష్యంగా గత 15 ఏళ్లుగా ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ విశేష సేవలందిస్తుందని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు తొండెపు ఆదినారాయణ అన్నారు. ఆదివారం మార్టూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఏలూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో, ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రాజకీయాలకతీతంగా, ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో నిర్విరామంగా వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. లక్ష మందికి ఉచిత ఆపరేషన్లు చేయించేందుకు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఉదయం 8 గంటల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున క్యాంపుకు తరలివచ్చారు. క్యాంప్ వచ్చిన వారికి ఎలాం టి సౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహిళలకు పురుషులకు వేరువేరుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వైద్యులు సోనాలి రియా అగర్వాల్ కంటి పరీక్షలు చేశారు. మొత్తం557 మంది హాజరు కాగా 350 మందికి కంటి ఆపరేషన్ కు రిఫర్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్టూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, తెలుగుదేశంపార్టీ మైనార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అబ్దుల్ రజాక్, సీనియర్ నాయ కులు కామేపల్లి హరిబాబు, పోపూరి శ్రీనివాసరావు, కామినేని జనార్దన్, కోటపాటి సురేష్ ,మిన్నకంటి రవి, తెలుగు యువత పర్చూరు నియో జకవర్గ అధ్యక్షుడు ఫారూక్, శానంపూడి చైతన్య, శానంపూడి చిరంజీవి, కారుమంచి కృష్ణ, ప్రసాద్, అనిల్, నోవా అగ్రిటెక్ వైస్ ప్రెసిడెంట్ పుల్లెల అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# బాపయ్య శెట్టి సేవలు చిరస్మరణీయం

**సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ**

**బండ్ల బాపయ్య విద్యాసంస్థ లలో చదివిన వారికి బండ్ల బాపయ్య శెట్టి దైవ సమానులు**

**వందేళ్లలో, వేలమంది ఉన్నత స్థాయి ఉద్యోగులను తీర్చిదిద్దిన ఘనత బండ్ల బాపయ్య విద్యాసంస్థలదే**






వేటపాలెం, నవంబర్ 06, ప్రజాపాలన : వేటపాలెం పరిసర ప్రాంతాలలో, విద్యాభివృద్ధికి బండ్ల బాపయ్య శెట్టి అందించిన సేవలు చిరస్మర ణీయ మని, బండ్ల బాపయ్య విద్యా సంస్థలలో చదివిన వారికి దైవ సమానులుగా, వారి గుండెల్లో కొలువైన మహనీయులు బండ్ల బాపయ్య శెట్టి అని, సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. చీరాల నియోజకవర్గ పరిధి లోని, వేటపాలెం బండ్ల బాపయ్య విద్యాసం స్థ ల శతాబ్ది ఉత్సవాల వేడుకలకు, ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహోన్నత చరిత్ర కలిగిన బండ్ల బాపయ్య విద్యాసంస్థల శతా బ్ది ఉత్సవ వేడుకలకు, ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశం,దొరకటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పేద వర్గాల ప్రజలకు మెరుగైన విద్యను, ఉచితంగా అందజేసేందుకు, విద్యా సంస్థలను స్థాపించడమే కాకుండా, ఉచిత మధ్యాహ్న భోజనాన్ని కూడా ఏర్పాటు చేసిన, దాతృ త్వం బండ్ల బాపయ్య దే కావటం, నేటి యువతకు స్ఫూర్తిదాయక మన్నారు. సామాజిక సేవా తత్వంతో, వేటపాలెం, పరిసర ప్రాంత ప్రజలకు విద్యను అందించేందుకు, బండ్ల బాపయ్య విద్యాసంస్థల పాత్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడి ఉంటుందని స్పష్టం చేశారు. పలువురు ప్రముఖులు, వక్తలు బండ్ల బాపయ్య శెట్టి ఔన్నత్యాన్ని, బండ్ల బాపయ్య విద్యాసంస్థల మహోన్నత్యాన్ని, వివరించారు. తొలుత బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ, శతాబ్ది ఉత్సవాల కమిటీ సిబిఐ మాజీ జెడి వి.వి.లక్ష్మీనారాయణకు,శాలువా కప్పి, మె మొంటో అందజేసి, అత్యంత ఘనంగా సన్మానించారు. విద్యా సంస్థలో పనిచేసిన విశ్రాంత ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని, విరాళాలు అందజేసి సహకారం అందజేస్తున్న దాతలను, కమిటీల ప్రతినిధులు, అత్యంత ఘనంగా సత్కరించి, తమ కృతజ్ఞతలు తెలియజేశారు. బట్టా మోహనరావు, కొసనం సుధాకర్ రావు ల నిర్వహణలో, బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ ఉపాధ్యక్షులు కోడూరు ఏకాంబరేశ్వర బాబు సబాధ్యక్షతన, జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ అధ్యక్షులు లెఫ్టినెంట్ కల్నల్ బండ్ల అంకయ్య, ఉపాధ్యక్షులు కోడూరు ఏకాంబరేశ్వరబాబు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బండ్ల శరత్ బాబు,సహాయ కార్యదర్శి నాగమాంబ, కమిటీ విద్యా సంస్థల కమిటీ సభ్యులు, శతాబ్ది ఉత్సవాల కమిటీ చైర్మన్ గొల్లపూడి సీతారామ్, కో చైర్మన్ డాక్టర్ సత్రం మల్లేశ్వరరావు, కార్యదర్శి ప్రత్తి వెంకట సుబ్బారావు, కోశాధికారి సజ్జా గురుమూర్తి, ప్రిన్సిపాల్ హెడ్మాస్టర్, విద్యా సంస్థల సిబ్బంది మరియు పూర్వ విద్యార్థుల సమిష్టి కృషితో, చరిత్రలో నిలిచిపోయేలా అత్యంత ఘనంగా, వైభవంగా శతాబ్ది ఉత్సవాలు జరిగాయి.

## బాబోయ్ పులులు.. ఎడాపెడా దాడులు

అదిలాబాద్, నవంబర్ 6: పులుల సంచారం జనంలో భయాందోళనరేకెత్తిస్తోంది..వరుసబెట్టి పశువులపై పంజా విసురుతుండడంతో జనం వణికిపోతున్నారు..ఎక్కడ ఎటు వైపు నుంచి వచ్చి విరుచుక పడుతుందోనని బిక్కుబిక్కు మంటూ గడుపుతున్నారు. కొమురం భీం జిల్లాతోపాటు ఆదిలాబాద్, భూపాలపల్లి, మహారాష్ట్రలో పులుల సంచారం కలకలం రేపుతోంది.కొమరంభీం జిల్లా కాగజ్‌నగర్ అటవీ డివిజన్ పరిదిలో పులుల సంచారం పెరిపోతుంది. మరీ ముఖ్యంగా కాగజ్ నగర్ మండలం వేంపల్లి, కోసిలి, అనుకొడ ప్రాంతాల్లో వారం రోజులుగా పులుల సంచరిస్తున్నాయి. అంతేకాదు వరుసగా పశువులపై దాడి చేసి చంపేస్తున్నాయి. ఇప్పటికే పది రోజుల్లో 8 పశువులను చంపేసిన పులి తాజాగా మండలం కోసిని బెస్ క్యాంప్ పక్కన అటవిలో ఎద్దు పై దాడి చేసింది.పులి దాడి లో ఎద్దు తీవ్రగాయాలో ఇంటికి చేరింది. ఇక తాజాగా ఆదిలాబాద్ జిల్లాలో బజార్ హత్నూర్ ,అలాగే తలమడుగు మండలాల్లో మహరాష్ట్ర నుంచి వచ్చిన పులి సంచరిస్తుంది..మొన్న బజార్ హత్నూర్ మండలంలోని ఆవులమందపై దాడి చేసిన పులి ఓ ఆవును చంపేసింది. తలమడుగు మండలంలో పల్సిబి.శివారులో పులిదాడిలో ఎద్దు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అటవీశాఖ అధికారులకు సమాచారంతో అక్కడకు చేరుకున్న అధికారులు చనిపోయిన ఎద్దు కుచులాపూర్ గ్రామానికి చెందిన వెంకన్నకు చెందిందిగా గుర్తించారు. పులి సంచారం నిజమేనని సాయంత్రం, ఉదయం వేళల్లో అటవీ ప్రాంతాల వైపు వెల్లవద్దని పోలీసులు హెచ్చరించారు..ఈరెండు జిల్లాల్లో పులుల సంచారం, పశువులపై పడి చంపేస్తుంటే రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమౌతుంది. అధికారులు మాత్రం పులి రక్షణతోపాటు జనం రక్షణ కోసం చర్యలు చేపట్టుతున్నట్లు చెప్పుతున్నారు.ఇక భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో పెద్దపులి బీభత్సం సృష్టిస్తోంది. కామన్ పల్లి కిష్టపురంపాడ్, దేవాదుల ప్రాజెక్ట్ పైపులైన్ సమిపంలో ఆవు, లేగదూడపై దాడి చేసి చంపేసింది. పులి కదలికలను గుర్తించెందుకు ఫారెస్ట్ అధికారులు సీసీ కెమరాలను అమర్చారు. పులి సంచారంతో.. పరిసర గ్రామాల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.మహా రాష్ట్ర లోని గడ్చిరోలీ, చంద్రా పూర్ రెండు జిల్లాల్లో పులుల దాడులు సంచలనంగా మారింది.

# గుజరాత్‌లో త్రిముఖ పోటీ..




గాంధీనగర్, నవంబర్ 6: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సొంత రాష్ట్రం గుజరాత్ లో ఎన్నికల సందడి మొదలైంది. డిసెంబర్ లో రెండు విడతల్లో 182 నియోజకవర్గాలకు పోలింగ్ జరగనుంది. కొన్నేళ్లుగా బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాత్రమే ఉన్న పోటీలోకి ఇప్పుడు ఆమ్ ఆద్మీ పార్టీ ఎంటర్ అయింది. దీంతో గుజరాత్ లో త్రిముఖ పోటీ నెలకొంది. ఢిల్లీ తర్వాత పంజాబ్ ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సంచలనం సృష్టించిన ఆమ్ ఆద్మీ పార్టీ గుజరాత్ లోనూ చరిత్ర సృష్టించబోతుందా, కమలం పార్టీని గట్టిగా ఢీకొట్టబోతుందా అనేది సర్వత్రా చర్చనీయాంశమైంది. ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడుతో కాంగ్రెస్ పార్టీ సైతం ఆందోళన చెందుతోందన్న వార్తలు వినిపిస్తున్నాయి. గత 25 సంవత్సరాలుగా గుజరాత్ ను పాలిస్తున్న బీజేపీ.. మరోసారి అధికారంలోకి వచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. పార్టీలో సమూల మార్పులు, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో ఈ సారి గుజరాత్ ను హస్తగతం చేసుకోవాలని కాంగ్రెస్ యోచిస్తుంటే.. ప్రధాని సొంత రాష్ట్రంలో సత్తా చాటి వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి దేశ ప్రజల దృష్టిని ఆకర్షించే ప్లాన్ తో ఆమ్ ఆద్మీ పార్టీ ముందుకెళ్తోంది. గుజరాత్ ఎన్నికల్లో గెలుపు కోసం ఎవరి వ్యూహాలకు వారు పదును పెడుతున్నారు. సుదీర్ఘ కాలంగా గుజరాత్ లో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీగానే చాలా కాలం పోటీ సాగింది. ఇప్పటివరకు గుజరాత్ లో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం, లేదంటే బీజేపీ ప్రభుత్వం మధ్యలో జనతా పార్టీ, జనతా దళ్, రాష్ట్రీయ జనతా దళ్ పార్టీలకు చెందిన వ్యక్తులు ముఖ్యమంత్రులుగా పనిచేసినా, స్వల్ప కాలం మాత్రమే వారు పదవిలో ఉన్నారు. 2017 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, వర్సెస్ కాంగ్రెస్ మధ్యనే పోటీ జరిగింది. ఇప్పుడు గుజరాత్ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. బీజేపీకి ప్రధాన ప్రత్యర్థిగా ఆమ్ ఆద్మీ పార్టీ మారింది. గుజరాత్ కురుక్షేత్రంలో బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీలు నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నాయి.ఢిల్లీ తర్వాత పంజాబ్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ.. ప్రస్తుతం గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. హిమాచల్ ప్రదేశ్ లో పోటీచేస్తున్నప్పటికి ప్రధాన ఫోకస్ మాత్రం గుజరాత్ పైనే పెట్టింది ఆమ్ ఆద్మీ పార్టీ. ఇటీవల కాలంలో ప్రతి నెలలో వీలైనన్ని ఎక్కువ సార్లు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ గుజరాత్ లో పర్యటినస్తూ.. ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్న వర్గాలను తమ పార్టీ వైపు ఆకర్షించే ప్రయత్నం చేస్తూ వస్తున్నారు. గుజరాత్ లో బీజేపీకి సంప్రాదాయ ఓటు బ్యాంకు ఉంది. అలాగే కాంగ్రెస్ కు కూడా క్షేత్రస్థాయి బలం ఉంది. గత కొన్నేళ్లుగా హస్తం పార్టీ బలహీన పడటంతో.. అక్కడ బలపడేందుకు అరవింద్ కేజ్రీవాల్ తనదైన వ్యూహాలతో అడుగులు వేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సొంత రాష్ట్రం కావడంతో ఇక్కడ ఆమ్ ఆద్మీ పార్టీ సత్తా చాటితే.. దీని ప్రభావం 2024 సాధారణ ఎన్నికలపై ఉంటుందనేది కేజ్రీవాల్ ప్లాన్ గా తెలుస్తోంది.గుజరాత్ లో ఓ ప్లాన్ ప్రకారం ఆమ్ ఆద్మీ పార్టీ ఎదుగుతూ వస్తోంది. 1998 నుంచి 25 ఏళ్ల పాటు బీజేపీ గుజరాత్ లో అధికారంలో ఉంటూ వస్తోంది. సాధారణంగా దీర్ఘ కాలం పాలించిన ఏ ప్రభుత్వంపై అయినా ప్రభుత్వ వ్యతిరేకత కన్పించడం సహజం. అయితే ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను పొందడంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం చెందుతుండటం, నాయకత్వ లోపంతో హస్తం పార్టీ గుజరాత్ లో అనుకున్నంత ఫెర్ఫార్మెన్స్ ఇవ్వకపోతుండటంతో.. ప్రభుత్వ వ్యతిరేక ఓటును తమవైపు తిప్పుకునేందుకు ఆప్ గత కొనేళ్ళుగా తన ప్రయత్నాలు చేస్తూ వస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీ ఎదుగుదల హస్తం పార్టీకి నష్టమేనని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. గుజరాత్ లో డిసెంబర్1 వ తేదీన మొదటి దశ, 5వ తేదీన రెండో విడతలో ఎన్నికలు జరగనుండగా, 8వ తేదీన ఓట్లు లెక్కిస్తారు. ఎప్పుడూ ద్విముఖ పోరు కనిపించే గుజరాత్ లో ఈ సారి త్రిముఖ పోటీ తప్పదనే అంచనాలు ఉన్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఏ మేరకు గుజరాత్ లో సత్తా చాటుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# ట్విట్టర్ భవిష్యత్తుపై నీలినీడలు

ముంబై, నవంబర్ 6 :సోషల్ మీడియా మైక్రోబ్లాగింగ్ సైట్ ట్విట్టర్ బ్లూటిక్ మార్క్ గురించి సర్వత్రా చర్చ జరుగుతోంది. దీనంతటికీ కారణం.. యూఎస్ టెక్ బిలియనీర్.. ట్విటర్ కొత్త యజమాని ఎలన్ మస్క్.. సాధారణంగా ఎలన్ మస్క్ నిర్ణయాలు చర్చల్లో నిలుస్తుంటాయి. అయితే.. ఎలోన్ మస్క్ ట్విట్టర్ కొనుగోలు చేయడమే.. ఆలస్యం కీలక సంస్కరణలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.. అంతకుముందు ఓ లెక్క.. ఇప్పటినుంచి మరో లెక్క అన్నట్లు.. తన మార్కును చూపించడం మొదలు పెట్టారు. మైక్రోబ్లాగింగ్ సైట్ సిబ్బంది నుంచి కంటెంట్ వరకు ఎన్నో మార్పులు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతోపాటు ట్విట్టర్ బ్లూ బ్యాడ్జ్ విషయంలో కూడా ఎలన్ మస్క్.. దిమ్మతిరిగే నిర్ణయం తీసుకున్నారు. బ్లూ టిక్‌ను ఉంచడానికి వినియోగదారులు నెలకు జూ వి 8 చెల్లించవలసి ఉంటుందని ప్రకటించారు. గత వారం ట్విట్టర్ కంపెనీని టేకోవర్ చేసుకున్న మస్క్, 'వెరిఫైడ్' యూజర్లు నెలకు జూ వి20 చెల్లించాల్సి ఉంటుందని ప్రకటించిన కొన్ని రోజుల తర్వాత కొత్త విధానం అమల్లోకి తీసుకువచ్చారు. అయితే, ధర కొనుగోలు శక్తి సమానత్వానికి అనుగుణంగా సర్దుబాటు చేసినట్లు మస్క్ చెప్పారు.మస్క్.. కొత్త విధానం ప్రకారం.. బ్లూ బ్యాడ్జ్ ధృవీకరించబడిన వినియోగదారులు " రిప్లే, ప్రస్తావనలు, శోధనలలో ప్రత్యేక ప్రాధాన్యత పొందుతారు. ఇంకా స్పామ్, స్కామ్ లాంటి వాటి నుంచి కూడా రక్షణ లభిస్తుంది.. వాటిని నిరోధించడానికి సహకారం అందిస్తుంది." కొత్త వినియోగదారులు ప్లాట్‌ఫారమ్‌లో ఎక్కువ జీబీ ఉన్న వీడియోలు, ఆడియో క్లిప్‌లను కూడా పోస్ట్ చేయవచ్చు. వెరిఫైడ్ వినియోగదారులు సగం కంటే ఎక్కువ ప్రకటనలకు బహిర్గతమవుతారు. ఇంకా కంపెనీతో పని చేయడానికి ఇష్టపడే ప్రచురణకర్తల కోసం పేవాల్ బైపాస్ కూడా ఉంటుంది."ఇది కంటెంట్ సృష్టికర్తలకు (యూజర్లు) రివార్డ్ చేయడానికి ట్విట్టర్‌కు ఆదాయ స్ట్రీమ్‌ను కూడా ఇస్తుంది. పబ్లిక్ ఫిగర్ అయిన వారి పేరు క్రింద సెకండరీ ట్యాగ్ ఉంటుంది. ఇది ఇప్పటికే రాజకీయ నాయకులకు సంబంధించినది" అని మస్క్ వరుస ట్వీట్‌లలో ప్రకటించారు.2021లో వరుసగా రెండో ఏడాది లాభాలను ఆర్జించడంలో విఫలమైన కంపెనీ, ఆదాయాన్ని పెంచే కొత్త మార్గాలను కనుగొనడంలో ఇబ్బంది పడుతున్న సమయంలో ఈ పాలసీ ప్రకటన వచ్చింది. అయితే ఎలితిబిబివతీ దాని నష్టాలను 2021 నుంచి గతేడాది వార్షిక ఆదాయం వరకు 80% తగ్గించింది.శాన్ ఫ్రాన్సిస్కో–ఆధారిత కంపెనీ ఈ సంవత్సరం ప్రారంభంలో రెండవ త్రైమాసికంలో వి1.2 బిలియన్ల ఆదాయాన్ని, వి270 మిలియన్ల ఆదాయ నష్టాన్ని నివేదించింది. ఇది ఆర్థిక విశ్లేషకులు చేసిన సగటు అంచనాల కంటే తక్కువగా ఉంది.కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, జూ బిలియనీర్ మధ్య నెలల తరబడి జరిగిన చట్టపరమైన గొడవల తర్వాత.. గత వారం ఖరారు చేసిన ధరకు కంపెనీని మస్క్ స్వాధీనం చేసుకోవడంతో చాలా మంది నిపుణులు కంపెనీ ఆదాయ నష్టాన్ని ముడిపెట్టారు.ఆర్థిక నష్టాలతో పాటు, కంపెనీ అంతర్గత పత్రాల ప్రకారం.. ట్విట్టర్ తన అత్యంత క్రియాశీల వినియోగదారులను కోల్పోతున్నట్లు గత నెలలో ఒక నివేదిక పేర్కొంది. 10 శాతం మంది వినియోగదారులను కలిగి ఉన్నప్పటికీ 90 శాతం కంటెంట్‌పై ఆధారపడిన "భారీ ట్వీటర్‌లను" నిమగ్నమై ఉంచడానికి కంపెనీ కష్టపడుతుందని పత్రాలు చూపించాయి.కొత్త నిబంధనలు ట్విట్టర్‌ను తప్పుడు సమాచార వేదికగా మారుస్తాయనే భయాలు ఉన్నాయి. ఎలితిబిబివతీ డబ్బుకు బదులుగా కంటెంట్‌కు ప్రాధాన్యతనిస్తుంది. కావున రాజకీయ పార్టీలు, పెద్ద సంస్థల వంటి ఆర్థిక బలం ఉన్నవారు ప్లాట్‌ఫారమ్ విశ్వసనీయతకు కోలుకోలేని విధంగాచ, నష్టాన్ని కలిగించే కుట్ర సిద్ధాంతాలను వ్యాప్తి చేయడానికి ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించవచ్చు.బ్లూ బ్యాడ్జ్‌తో పెయిడ్ యూజర్‌లు పోస్ట్ చేసిన పోస్ట్‌లకు ప్రాధాన్యతనిస్తుందన్న మస్క్.. చివరికి బ్లూ బ్యాడ్జ్‌కి చెల్లించడానికి ఇష్టపడని వారిపై ఎలాంటి విషయాలను జోడించనున్నారు.. అనే వాటిని మాత్రం మస్క్ ఇంకా స్పష్టం చేయలేదు.బ్లూ టిక్ అనేది ట్విట్టర్ వినియోగదారు ప్రాముఖ్యతను తెలుపుతుంది. మస్క్ 'డిజిటల్ టౌన్ స్క్వేర్'గా పేర్కొన్న దానికి అతని లేదా ఆమె ప్రాముఖ్యతను నిర్వచించే ఒక గుర్తింపు మాత్రమే. కానీ ట్విట్టర్ ముఖ్యమైన, విలువైన ఫీచర్ చివరికి మొత్తం ప్లాట్‌ఫారమ్‌ను తగ్గించే సాధనంగా మారుతుందని చాలా మంది భయపడుతున్నారు.ట్విట్టర్ యజమాని మస్క్ నిర్ణయాలతో.. ఇండియా యూజర్లు స్వదేశీ మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫారమ్ కూ వైపు మళ్ళుతున్నారు. 50 మిలియన్లకు పైగా మంది కూ యాప్ ను డౌన్‌లోడ్ చేసుకున్నట్లు కంపెనీ ప్రకటించింది. గతేడాదితో పోలిస్తే.. వినియోగదారుల సంఖ్య గణనీయంగా పెరిగిందని కంపెనీ పేర్కొంది. బహుభాషా కూ యాప్ 2020లో కన్నడ భాషకు మద్దతుతో ట్విట్టర్‌కు ప్రత్యామ్నాయంగా ఉద్భవించింది. హిందీ, ఇంగ్లీష్, తమిళం, తెలుగు, అస్సామీ, మరాఠీ, బంగ్లా, గుజరాతీ భాషల్లోకి విస్తరించింది. ఈ యాప్ ప్రస్తుతం 10 భాషల్లో అందుబాటులో ఉంది.కూ యూజర్ల సంఖ్య పెరగడంపై కూ సీఈవో, సహ వ్యవస్థాపకుడు అప్రమేయ రాధాకృష్ణ స్పందించారు. 50 మిలియన్ల డౌన్‌లోడ్ మార్కును దాటినందుకు చాలా సంతోషిస్తున్నామని తెలిపారు. తమ వేగవంతమైన వృద్ధి, భారతీయులు తాము అందిస్తున్న సేవలకు ఇది నిదర్శనం అని కూ సీఈవో, సహ వ్యవస్థాపకుడు అప్రమేయ రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు

# టీడీపీకి మంచి రోజులు వస్తాయా..?

హైదరాబాద్, నవంబర్ 6 :ఇటీవల పార్టీలో చేరిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తూ చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు బక్కని నరసింహులను టీడీపీ పొలిట్ బ్యూరోలోకి తీసుకున్నారు. జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. గతంలో టీడీపీలో కీలక పాత్ర పోషించిన కాసాని జ్ఞానేశ్వర్.. ఇటీవలి కాలంలో సైలెంట్‌గా ఉన్నారు. ఇటీవల ఆయన టీఆర్ఎస్ లేదా బీజేపీలోకి చేరుతారని అనుకున్నారు. ఆయన ఇంటికి వెళ్లి ఈటల, హరీష్ రావు చర్చలు జరిపారు. అయితే కాసాని మాత్రం అనూహ్యంగా టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నారు. పది రోజుల కిందట ఆయన టీడీపీలో చేరారు. ఇప్పుడు ఆయనకు పగ్గాలు అప్పగిస్తూ చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఆర్థికంగా బలవంతుడైన కాసాని జ్ఞానేశ్వర్.. తెలంగాణలో పార్టీ పరిస్థితిని మెరుగు పరుస్తారని చంద్రబాబు ఆశిస్తున్నారు.ఎల్.రమణ టీ టీడీపీకి రాజీనామా చేసి టీఆర్ఎస్‌లో చేరిన తర్వాత.. పూర్తిగా టీ టీడీపీ కార్యక్రమాలు ఆగిపోయాయి. బక్కని నరసింహులును నియమించినా... క్యాడర్‌ను కదిలించలేకపోయారు. కాసాని జ్ఞానేశ్వర్ పలువురు బీసీ నేతలను మళ్లీ పార్టీలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. టీఆర్ఎస్ పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మారుస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం... తెలంగాణ బీసీ వర్గాల్లో టీడీపీకి ఇప్పటికీ మంచి ఆదరణ ఉందని .. దాన్ని ఓట్లుగా మలుచుకోగల నేతలు ఉంటే సీట్లు సాధించమని టీడీపీ అగ్రనాయకత్వం అంచనా వేస్తోంది. 2014 లో 15 అసెంబ్లీ సీట్లు గెలిచిన టీడీపీ.. 2018లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్నా రెండు సీట్లు మాత్రమే గెలిచింది. గెలిచిన ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా తర్వాత టీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడిగా ఉన్నారు కాసాని జ్ఞానేశ్వర్. తెలంగాణలో ముదిరాజు సామాజిక వర్గం బలంగా ఉంది. 2018లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు కాసాని. గతంలో ఆయన ఎమ్మెల్సీగా, రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్మన్ గా పనిచేశారు. కాసాని చేరికతో టీడీపీకి తెలంగాణలో పూర్వ వైభవం వస్తుందన్నారు చంద్రబాబు. త్వరలోనే తెలంగాణలో టీడీపీ సభ్యత్వ నమోదు చేపట్టనున్నారు. తెలంగాణలో టీడీపీకి నేతలు దూరమైనా కేడ్ బలంగానే ఉందని అంచనా వేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి గ్రేటర్‌తో పాటు ఖమ్మం వంటి చోట్ల మంచి ఫలితాలు వచ్చేందుకు కాస్త కష్టపడే.. మంచి నాయకులు ఉంటే చాలన్న వాదన వినిపిస్తూండటంతో... కాసానికి కొత్త బాధ్యతలు ఇవ్వడం.. చర్చనీయాంశమవుతోంది. టీడీపీని వీడి ఇతర పార్టీల్లో చేరిన కొంత మంది నేతలు తిరిగి టీడీపీలో చేరుతారని ఆ పార్టీ నేతలు ప్రచారం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో కొన్ని బలం ఉన్న నియోజకవర్గాల్లో ప్రత్యేక దృష్టి పెట్టి.. పని చేయాలని నిర్ణయించుకున్నారని చెబుతున్నారు.

# టీచర్లకు భయో మెట్రిక్...

కరీంనగర్, నవంబర్ 6:ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రతినెలా వేలల్లో జీతాలు అందుకుంటూ.. వృత్తిపై నిబద్ధతలేని కొందరు టీచర్లపై అదుపు తెచ్చేందుకు విద్యాశాఖ ఉన్నతాధికారులు పకడ్బందీగా ప్లాన్ చేశారు. హాజరు విషయంలో అవకతవగలకు పాల్పడుతూ తమ ఇష్టం వచ్చినట్టుగా వివరణలు ఇస్తున్న వారిని కంట్రోల్ చేసేందుకు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో బయోమెట్రిక్ హాజరు విధానం అమలుకు అంతా సిద్ధం చేశారు. సరైన సమయానికి విధులకు సక్రమంగా హాజరు కాని ఉపాధ్యాయులను దారిలో పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నం చాలా మందిలో ఆందోళన రేపుతోంది. సొంత పనులు వ్యాపారాలను చక్కబెట్టుకునేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తున్న ఉపాధ్యాయులతో పాటు, డిప్యూటేషన్ల పేరుతో కొనసాగుతున్న వారికి బయోమెట్రిక్ విధానం భయానికి గురి చేస్తుంది. పాఠశాలకు ఇష్టం వచ్చిన సమయాల్లో వెళ్లేవారు కూడా ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. దూర ప్రాంతాల్లోని బడుల్లో పనిచేస్తూ జిల్లా కేంద్రాల్లో సొంత గ్రామాల్లో ఉండేవారు నిర్మిత సమయానికి విధులకు హాజరయ్యే వారిలో వణుకు మొదలైంది. ప్రభుత్వం డిప్యూటేషన్ విధానాన్ని రద్దు చేసిన జిల్లాల్లో అడ్డదారుల్లో పలుకుబడి డిప్యూటేషన్లు, ఆన్ డ్యూటీ లు కొనసాగుతూనే ఉన్నాయి. పక్క జిల్లాలో పనిచేస్తున్న వారు కూడా కరీంనగర్ జిల్లాలో ఇప్పటికీ డిప్యుటేషన్ల పై పని చేస్తున్నారు. అన్టిల్ ఫర్దర్ ఆర్డర్ అని డిప్యూటేషన్ ఉత్తర్వులలో జిల్లా విద్యాశాఖ పేర్కొనడం ఇలాంటి వారికి కలిసి వస్తోంది. ఆన్ డ్యూటీల పేరుతో పలువురు సర్దుబాటు పేరుతో మరికొందరు నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారు. బయోమెట్రిక్ హాజరు విధానం అమలుకు రంగం సిద్ధమవడంతో తమ పరిస్థితి ఏంటి అనే విషయంపై వారు ఆందోళన చెందుతున్నారు.ఇలాంటి వారు పనిచేస్తున్న పాఠశాలల్లో తప్పని సరిగా బయోమెట్రిక్ హాజరు చేయాల్సి ఉండడంతో పని చేస్తున్న బడులకు వెళ్లాల్సిందేనా అనే దానిపై చర్చలు జరుపుతున్నారు. మరోవైపు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా అన్వేషించే పనిలో కొందరు ఉన్నట్లు సమాచారం. జిల్లా విద్యాశాఖ ఎంఈఓ కార్యాలయాల్లో వివిధ రకాల కార్యక్రమాల అమలుకు ఆన్ డ్యూటీ పై కొనసాగుతున్న కొందరు ఉపాధ్యాయులు.. స్కూళ్ల వైపు వెళ్లడం లేదని ఆరోపణలు కూడా ఉన్నాయి. జిల్లాలోని 623 ప్రభుత్వ పాఠశాలబల్లో కొత్తగా బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేస్తున్నారు. ఈ బడుల్లో ప్రస్తుతం 2,693 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఇప్పటికే పెద్దపల్లి జిల్లాలోని పాఠశాలల్లో అదనంగా ఉన్న 12 యంత్రాలను కరీంనగర్ కు తెప్పించారు. టెక్నీషియన్లు వాటిని అప్డేట్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. మిగిలిన యంత్రాలను కూడా రెండు మూడు రోజుల్లో అధికారులు కరీంనగర్ కు తెప్పిస్తున్నారు. వాటిలో పాఠశాల వారీగా ఉపాధ్యాయుల వివరాలను వేలి ముద్రలకు సంబంధించిన వివరాలను పొందుపరచనున్నారు. ఈ నెల రెండో వారం నుంచి బయోమెట్రిక్ విధానం అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. దీంతో వివిధ కారణాలతో బడికి డుమ్మా కొట్టి ప్రైవేటు కార్యకలాపాలు చేస్తున్న ఉపాధ్యాయుల ఆగడాలకు అడ్డుకట్ట వేసే వీలుంది. ఒకవైపు విద్యా ప్రమాణాలను పెంచడానికి ప్రభుత్వం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ సరికొత్త సౌకర్యాలను అందిస్తూ ఉంటే కొందరి టీచర్ల వ్యవహారం వల్ల పేద విద్యార్థులకు చదువు సమస్యాత్మకంగానే మారుతోంది.



## సార్ తో అమ్మాయి ఏమిటో ఆ గుసగుసలు?




ధనుష్ ద్విభాషా చిత్రం సర్ (వాతి–తమిళం)తో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. సంయుక్తా మీనన్ కథానాయికగా నటిస్తోంది. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో సాయి కుమార్ విలన్ గా నటిస్తున్నాడు. సితార ఎంటర్ టైన్ మెంట్స్ – ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా చిత్రబృందం నాయకానాయికలతో కూడుకున్న ఒక అందమైన పోస్టర్ ని రిలీజ్ చేసింది. ఈ పోస్టర్ లో ధనుష్ ఎప్పటిలానే పక్కింటి కుర్రాడిలా ఎంతో నేచురల్ గా కనిపిస్తున్నాడు. సంయుక్త చీరకట్టులో సాంప్రదాయబద్ధంగా కనిపిస్తోంది. సర్ తో అమ్మయి చూపులు కలిసిన వేళ వాతావరణం ఎంతో ఆహ్లాదంగా మారింది. ఆ ఇరువురి నడుమా ఏమిటో ఆ గుసగుసలు? అంటూ నెటిజనుల్లోను గుసగుస మొదలైంది. సర్ ప్రచారం వేగవంతం చేసేందుకు చిత్రబృందం సన్నాహకాల్లో ఉంది. తాజాగా ఈ మూవీ నుంచి తొలి సింగిల్ ని రిలీజ్ చేస్తున్నామని పోస్టర్ ద్వారా ప్రకటించారు. ఆదిత్య మ్యూజిక్ ద్వారా ఈ సినిమా పాటలు విడుదల కానున్నాయి. ధనుష్ నటిస్తున్న ఈ ద్విభాషా చిత్రంపై చక్కని అంచనాలు ఏర్పడుతున్నాయి. నిజానికి డిసెంబర్ 2 న థియేటర్లలో విడుదల కావాల్సిన సర్/వాతి వచ్చే ఏడాదికి వాయిదా పడే అవకాశం ఉందని ఇటీవల గుసగుసలు వినిపించాయి. ఈ చిత్రాన్ని 2023 ఫిబ్రవరిలో విడుదల చేయాలని భావిస్తున్నట్టు టాక్. కొత్త విడుదల తేదీ గురించి మేకర్స్ త్వరలో అధికారిక ప్రకటన చేయనున్నారని సమాచారం.

## ఎన్టీఆర్ 30.. ఒక్క ఫోటోతో అన్నిటికి చెక్..!



ఆర్ఆర్ఆర్ తర్వాత ఓ పక్క రాం చరణ్ శంకర్ డైరక్షన్ లో చేస్తున్న సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. ఎన్టీఆర్ 30వ సినిమా ఎనౌన్స్ చేసినా సరే సెట్స్ మీదకు వెళ్లలేదు. ఎన్టీఆర్ 30వ సినిమా కొరటాల శివ డైరక్షన్ లో ఫిక్స్ చేసుకున్నారు. సినిమా ఎనౌన్స్ మెంట్ తో పాటుగా నేను వస్తున్నా అంటూ ఎన్టీఆర్ వాయిస్ తో ఓ గ్లింప్స్ కూడా రిలీజ్ చేశారు. ఆచార్య రిలీజ్ కు ముందు కొరటాల శివ మీద పూర్తి నమ్మకం ఉండేది కానీ ఆచార్య ఫ్లాప్ అవడంతో అది కాస్త తగ్గింది. మళ్లీ ఎన్టీఆర్ సినిమాతో తనని తాను ప్రూవ్ చేసుకోవాలని చూస్తున్నాడు కొరటాల శివ. ఈ సినిమా కూడా చాలా రోజులుగా నాన్చుతూ వస్తున్నారు. మార్చిలో ఆర్.ఆర్.ఆర్ రిలీజైతే నవంబర్ వచ్చినా సరే ఎన్.టి.ఆర్ సినిమా సెట్స్ మీదకు వెళ్లలేదు. ఒకానొక దశలో ఈ కాంబినేషన్ సినిమా క్యాన్సిల్ అయ్యిందన్న వార్తలు కూడా వచ్చాయి. మేకర్స్ ఈ విషయంపై క్లారిటీ ఇస్తూనే వచ్చారు. ఫైనల్ గా కొరటాల శివ తన కెమెరా మెన్ ఆర్ట్ డైరక్టర్ తో ఎన్.టి.ఆర్ 30 గురించి డిస్కస్ చేస్తున్న ఫోటోలు బయటకు వచ్చాయి. ప్రీ ప్రొడక్షన్ వర్క్ స్పీడ్ గా జరుగుతుందని త్వరలో సినిమా సెట్స్ మీదకు వెళుతుందని చిత్రయూనిట్ చెప్పారు. ఆచార్య తర్వాత కొరటాల శివ కనిపించడం ఇదే తొలిసారి. అంతకుముందు వరుస సినిమాలు సూపర్ హిట్లు కొట్టినా ఒక్క ఫ్లాప్ పడటంతో కొరటాల శివ మీద రకరకాల కామెంట్స్ వచ్చాయి. అంతేకాదు ఎన్.టి.ఆర్ కూడా కొరటల శివని కాదని మరో డైరక్టర్ తో సినిమాకు సిద్ధమయ్యాడని వార్తలు రాశారు. అసలు ఎన్.టి.ఆర్ 30 ఉంటుందా లేదా అంటూ కూడా ఫ్యాన్స్ ప్రశ్నల మీద ప్రశ్నలు వేశారు. వీటన్నిటికీ ఒక్క ఫోటోతో సమాధానం చెప్పారు కొరటాల శివ. సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తి కాగానే త్వరలో సెట్స్ మీదకు వెళ్తుందని తెలుస్తుంది. ఈ సినిమాకు రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. యువసుధ ఎంటర్టైన్ మెంట్స్ లో మిక్కిలినేని సుధాకర్ ఎన్.టి.ఆర్ 30వ సినిమా నిర్మిస్తున్నారు. సినిమాలో హీరోయిన్ ఎవరన్నది ఇంకా ఫైనల్ అవలేదు. బాలీవుడ్ అందాల భామ జాన్వి కపూర్ ఎన్.టి.ఆర్ తో నటించడానికి ఆసక్తి చూపిస్తుంది. ఎలాగు తాము చేసేది పాన్ ఇండియా ప్రాజెక్ట్ కాబట్టి జాన్వి కలిసి వస్తుందని ఆమెని హీరోయిన్ గా ఫిక్స్ చేయాలని దర్శక నిర్మాతలు డిస్కస్ చేస్తున్నారు. ఎన్.టి.ఆర్ ఆర్ట్స్ లో కళ్యాణ్ రామ్ కూడా ఈ సినిమా నిర్మాణంలో లో కళ్యాణ్ రామ్ కూడా ఈ సినిమా నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్నారు. అనిరుధ్ రవిచంద్రన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ మూవీ 2023 సెకండ్ హాఫ్ లో రిలీజ్ ఉంటుందని టాక్.

## ఇస్మార్ట్ బ్యూటీ అందమైన కోరిక..!



ఇండస్ట్రీలో చాలాసార్లు లక్ ఫేవర్ చేస్తే.. కొన్నిసార్లు మాత్రమే టాలెంట్ పని చేస్తుందని అనుకోవచ్చు. అలా ఎందుకు అంటే అందం అభినయం ఉన్న చాలా మందికి అవకాశాలు ఉండవు. కానీ ఎవరికైతే లక్ తోడవుతుందో వారికి వరుస అవకాశాలు వస్తాయి. అయితే అలాంటి అన్ లక్కీ హీరోయిన్స్ లో ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ ఒకరు. తెలుగులో అమ్మడు చేసిన సినిమాలతో ఆమెకు ఒక ఇమేజ్ ఏర్పడింది. యువ హీరోలతో జోడీ కట్టిన నభా నటేష్ ప్రస్తుతం ఛాన్సులు లేక ఖాళీగా ఉంటుంది. నటనతోనే కాదు అందంతో కూడా మెప్పించాలని అమ్మడు చేస్తున్న ప్రయత్నాలు అలరిస్తున్నాయి. సుధీర్ బాబు నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన నభా ఆ తర్వాత వరుస సినిమాలతో కెరియర్ లో జోష్ కనబరచింది. పూరీ జగన్నాథ్ డైరక్షన్ లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో తన మాస్ పాత్రలో అదరగొట్టింది నభా నటేష్. ఆ సినిమాతో సూపర్ హిట్ కొట్టి సాయి ధరం తేజ్. బెల్లంకొండ శ్రీనివాస్ సినిమాల్లో ఛాన్స్ దక్కించుకుంది అమ్మడు. సోలో బ్రతుకే సో బెటర్ అల్లుడు అదుర్స్ రెండు సినిమాలు బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టడంతో నభా నటేష్ కెరియర్ లో వెనకపడ్డది. చివరగా నితిన్ మ్యాస్ట్రో సినిమాలో కనిపించిన నభా ఆ సినిమా కూడా యావరేజ్ గా నిలవడంతో పెద్దగా ఛాన్సులు రాలేదు. అయితే సినిమా అవకాశాలు వచ్చినా రాకపోయినా తనకు వచ్చిన ఈ కొద్దిపాటి ఐడెంటిటీతోనే సోషల్ మీడియాలో సందడి చేస్తుంది నభా నటేష్.

## వీరయ్య సెట్లో భోళాశంకర్ డైరెక్టర్ వీరంగం



మెగాస్టార్ చిరంజీవి వాల్తేర్ వీరయ్య అనే మాస్ ఎంటర్ టైనర్ తో బరిలో దిగుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు మెహర్ రమేష్ దర్శకత్వంలో భోళా శంకర్ చేస్తున్నాడు. ఈ రెండు సినిమాలతో 90ల నాటి ఊపు మళ్లీ తేవాలన్నది అన్నయ్య చిరు ఆలోచన. తాజా సమాచారం మేరకు... మెహర్ రమేష్ పుట్టినరోజును వాల్తేర్ వీరయ్య సెట్స్ లో చిరంజీవి ఘనంగా జరిపారు. దర్శకుడు బాబీ – శేఖర్ మాస్టర్ లతో అక్కడ బర్త్ డే బోయ్ కూడా కనిపించారు. సత్యదేవ్– గెటప్ శ్రీను– సప్తగిరి– శ్రీనివాస రెడ్డి తదితరులు కూడా సెట్స్ పై ఉన్నారు. ప్రస్తుతం ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాల్తేరు వీరయ్య 2023 సంక్రాంతికి థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కి సిద్ధంగా ఉంది. అంతా సవ్యంగా సాగితే భోళా శంకర్ 2023 వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆసక్తికరంగా వాల్తేరు వీరయ్య కంటే ముందే ప్రారంభమైన భోళాశంకర్ రేసులో వెనకబడింది. ఈ మూవీ చిత్రీకరణ ఎందుకనో అంతకంతకు ఆలస్యమవుతోంది. మెహర్ ని కాదని అన్నయ్య బాబీ కోసం ఫుల్ కాల్షీట్లు కేటాయించడం వెనక ఏం జరుగుతోందో అంటూ గుసగుసలు వినిపించాయి. అయితే చిరు తన వేషధారణ మార్పు కోసం అనుకూలత కోసం ఇలా షెడ్యూళ్లను ఇరువురు డైరెక్టర్స్ నడుమా ఎక్స్ ఛేంజ్ చేసుకుంటున్నారని దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. గాడ్ ఫాదర్ తో ఫుల్ ఫామ్ లోకి వచ్చిన చిరు ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ గ్యాంగ్ లీడర్ – రౌడీ అల్లుడు తరహా హిట్లు కొట్టేయాలని కసితో పని చేస్తున్నారు.

మెహర్ కంబ్యాక్ సాధ్యమేనా?

శక్తి– బిల్లా – షాడో లాంటి భారీ చిత్రాల్ని తెరకెక్కించి వరుసగా డిజాస్టర్లు అందుకున్న మెహర్ రమేష్ చాలా కాలంగా కంబ్యాక్ కోసం ఆశగా వేచి చూస్తున్నారు. అవకాశాల్లేని క్రమంలో అన్నయ్య స్నేహహస్తం అందించి మెహర్ కి ఓ భారీ అవకాశమిచ్చారు. ఇంతకుముందు కరోనా క్రైసిస్ కాలంలో మెగాస్టార్ చేపట్టిన పరిశ్రమ కార్మికులకు నిత్యావసరాల పంపిణీ కార్యక్రమాన్ని మెహర్ రమేష్ సారథ్యంలో విజయవంతంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. చిరుతో ఆయన ఎంతో సన్నిహితంగా మెలుగుతారు. అన్నయ్యతో సినిమా చేసి కసిగా హిట్ కొట్టి కంబ్యాక్ అవ్వాలని మెహర్ కూడా చాలా శ్రమిస్తున్నారు.

## పండంటి పాపకు జన్మనిచ్చిన అలియాభట్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ పండింటి పాపకు జన్మనిచ్చారు. ఆదివారం ఉదయం భర్త రణబీర్ కపూర్?తో కలిసి ముంబైలోని రిలయన్స్ ఆసుపత్రిలో చేరిన ఆలియా.. మధ్యాహ్నం సమయంలో ఆడపిల్లకు జన్మనిచ్చారు. ప్రస్తుతం తల్లీబిడ్డా ఇద్దరూ క్షేమంగానే ఉన్నారని కపూర్ కుటుంబసభ్యులు తెలిపారు. రణబీర్?తోపాటు సోనీ రజ్దాన్.. నీతూ కపూర్ ఆసుపత్రిలో అలియాతో ఉన్నారు. పాప రాకతో కపూర్ కుటుంబంలో సందడి వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యుల ఆనందానికి అవదుల్లేవ్. ఇక సోషల్ మీడియా వేదికగా సినీ ప్రముఖులు ఆలియా–రణబీర్ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అలియాభట్–రణబీర్ కపూర్ ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఏప్రిల్ 14న వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఇరు కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహం ఘనంగా జరిగింది. అటుపై పెళ్లైన రెండు నెలలకే ఆలియా గర్భం దాల్చిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. అయినా షూటింగ్ లకు ఎలాంటి అంతరాయం కలగకుండా గర్భిణీగా ఉన్న సమయంలోనూ షూటింగ్స్.. ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇదే ఈ ఏడాది దంపతులిద్దరు కలిసి నటించిన బ్రహ్మాస్త్ర మొదటి భాగం రిలీజ్ అయింది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన సినిమా మంచి ఓపెనింగ్స్ సాధించింది. వరుస ఫెయిల్యూర్స్ తో ఇబ్బంది పడుతోన్న బాలీవుడ్ కి ఈ సినిమా ఓ పెనింగ్స్ తో ఊపిరి పోసింది. ఆ రకంగా ఈ జంట వివాహం బాలీవుడ్ కి సెంటిమెంట్ గా మారింది. అలాగే అలియా గర్భంతోనే ఓ హాలీవుడ్ సినిమా షూటింగ్ లో పాల్గొన్నారు. సాహసోపేతమైన యాక్షన్ సన్నివేశాల్లో సైతం భయపడకుండా పాల్గొన్నారు. ఆ విషయంలో అలియా హీరోయిన్లందరికీ ఆదర్శంగానూ నిలిచింది. ప్రస్తుతం ఆమె కథానాయికగా పలు సినిమాలు చేస్తోంది. తాజాగా మాతృమూర్తిగా ప్రమోట్ అయిన నేపథ్యంలో కొన్ని నెలలు పాటు విశ్రాంతి తీసుకోనున్నారు. కోలుకున్న అనంతరం మళ్లీ షూట్ లో బిజీ కానుంది.

## టాలీవుడ్ కు కొత్త ఐటమ్ గాళ్ వచ్చేసింది!



'సింగ్ సాబ్ ది గ్రేట్ ' మూవీతో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఉత్తరాఖండ్ బ్యూటీ ఊర్వశీ రౌతెలా. సినిమాల్లో కంటే సోసల్ మీడియాలో ద్వారా తనదైన మార్కు హాట్ ఫొటో షూట్ లతో నెట్టింట వైరల్ అవుతూ వస్తోంది. సోషల్ మీడియాలో 60 మిలియన్ ల ఫాలోవర్స్ ని సొంతం చేసుకుని క్రేజీ హాట్ లేడీగా ప్రత్యేక గుర్తింపుని సొంతం చేసుకుంది. సనమ్ రే హేట్ స్టోరీ 4 పాగల్ పంటీ వంటి సినిమాలతో బాలీవుడ్ లో తన ప్రత్యేకతను చాటుకుంది. హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చినా ఊర్వశీ రౌతేలా ఆశించిన స్థాయిలో మాత్రం గుర్తింపుని సొంతం చేసుకోలేకపోయింది. హాట్ హాట్ క్యారెక్టర్లకు కేరాఫ్ అడ్రస్ గా మారి యూత్ ఆడియన్స్ లో హ్యూజ్ క్రేజ్ ని సొంతం చేసుకుంది. ప్రత్యేక గీతాల్లో నర్తిస్తూ స్పెషల్ ఐటమ్ సాంగ్ లకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. సంపత్ నంది షో రన్నర్ గా వ్యవహరించిన 'బ్లాక్ రోజ్' వెబ్ సిరీస్ తో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇవ్వాలనుకుంది. ఇదిలా వుంటే తన అందాలతో కుర్రాకారుని కిర్రెక్కిస్తున్నఊర్వశీ రౌతేలా టాలీవుడ్ మేకర్ లకు కొత్త ఐటమ్ గళ్ గా మారిపోయింది. బ్యాక్ టు బ్యాక్ క్రేజీ సినిమాల్లో ఆఫర్లని దక్కించుకుంటూ వస్తోంది.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com